VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 161, పేజీలు - 08

గురువారం, నవంబర్ 20, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## మహిళల్ని కోటీశ్వరుల్ని

# చేయడమే లక్ష్యం

### ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించిన రేవంత్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా 'ఇందిరమ్మ చీరల పంపిణీ' పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయనున్నారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆమె సేవలను స్మరించుకున్న సీఎం రేవంత్ రెడ్డి, పలువురు లబ్ధిదారులకు చీరలు అందజేసి పంపిణీ ప్రారంభించారు. ఈ చీరలు సిరిసిల్ల నేత కళాకారులు తయారు చేస్తున్నారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తుందని సీఎం రేవంత్ భావిస్తున్నారు. ఇందిరమ్మ చీరలు మహిళల స్వయం ప్రతిపత్తికి చిహ్నం. మేము మహిళలను కోటీపతులను తీర్చిదిద్దాలని, వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ డా.బి.ఆర్. అంబేద్కర్ కలలను నెరవేర్చారు. బ్యాంకుల జాతీయాకరణ, భూమి సీలింగ్ చట్టం, పేదలకు భూముల పంపిణీ, ఇళ్ల నిర్మాణం మొదలైనవి ఆమె సేవలు. మేము ఆ ఆదర్శాలతో మహిళల సాధికారతకు కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు 'ఇందిరమ్మ చీరలు' ధరించాలి. వారు మహిళల స్వయం ప్రతిపత్తి, గౌరవానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి" అని పిలుపునిచ్చారు.

"మేము మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని లక్ష్యం పెట్టుకున్నాం. పెట్రోల్ బంకులు, ఆర్టీసీకు 1,000 బస్సులు మహిళా స్వయం సహాయక బృందాలకు కేటాయించాం. ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుతోనే, రాజకీయంలో మహిళలకు ప్రాధాన్యత" అని ప్రకటించారు. "చీరల తయారీకి సమయం తీసుకుంటుంది కాబట్టి, రెండు దశల్లో పంపిణీ చేస్తున్నామన్నారు. నాణ్యతపై రాజీ లేదు. టెక్నాలజీతో పారదర్శకత, నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. రేషన్ కార్డ్ ఉన్న బీపీఎల్ కుటుంబాల్లోని మహిళలు, వితంతు మహిళలు, వృద్ధాప్య మహిళలు అందరికీ పంపిణీ చేస్తున్నారు. పంపిణీ ప్రక్రియలో పారదర్శకత కల్పించడానికి టెక్నాలజీ ఉపయోగిస్తూ, నాణ్యతపై ఎటువంటి రాజీ కాకుండా పర్యవేక్షణ చేస్తారు. మొత్తం బడ్జెట్ రూ.1,000 కోట్లు గా కేటాయించారు. తర్వాత చీరల లబ్దిదారులతో సీఎం రేవంత్ మాట్లాడారు. త మకు ఇస్తున్న చీరల డిజైన్లు ఎంతో బాగున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు

2లో..

## పాట్నా డిప్యూటీ సీఎం కోసం

# హెూరాహెూరీ

### 20 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం



పాట్నా (ప్రశ్న న్యూస్) నవంబర్ 20న బిహార్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. గురువారం ఉదయం 11:30 గంటలకు రాజధాని పాట్నాలోని గాంధీ మైదానంలో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తో పాటు 20 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని సమాచారం. డిప్యూటీ సీఎం పదవికి బీజేపీ నుంచి సామ్రాట్ చౌదరి, మంగళ్ పాండే, విజయ్ కుమార్ సిన్హా రేసులో ఉన్నారు. విజయ్ సిన్హా స్పీకర్ పదవికి కూడా రేసులో ఉన్నారని వినిపిస్తోంది. బీజేపీ నుంచి మంత్రులుగా నితిన్ నవీన్, రమా నిషాద్, శ్రేయసి సింగ్, పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఒకరు లేదా ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించే అవకాశం కనిపిస్తోంది. ఓ మహిళను కూడా డిప్యూటీ

2లో..

## 'వోకల్ ఫర్ లోకల్' మంత్రం

### - పుట్టపర్తి వేదికగా ప్రధాని మోదీ కీలక పిలుపు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు. హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ సత్యసాయి బాబా జీవితం 'వసుధైవ కుటుంబం' అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. "లవ్ ఆల్,

2లో..

## తెలంగాణలో పంచాయతీ

# ఎన్నికలకు కసరత్తు

### ప్రారంభించిన ఎన్నికల సంఘం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ఇప్పుడిప్పుడే చిక్కుముడి వీడుతోంది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ఇప్పటికే విడుదలైన పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రద్దు చేయగా

2లో..

# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

- కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ'
- రెండో విడత నిధులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ
- ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగంపై రైతులకు పిలుపు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ఐటీ నిపుణులకు ఎంతటి కీర్తిప్రతిష్ఠలు ఉన్నాయో, ఆంధ్రప్రదేశ్ రైతులు కూడా అదే స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బటన్ నొక్కి 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.3,135 కోట్లను జమ చేశారు. అనంతరం 'రచ్చబండ' కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ "రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులు విడుదల చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా ఈ ఏడాది ఆగస్టులో తొలి విడతగా రూ.3,175 కోట్లు జమ చేశాం. ఇప్పుడు రెండో విడతతో కలిపి మొత్తం రూ.6,310 కోట్లను అన్నదాతలకు అందించాం. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా

2లో..

## ఓడిన చోటే

# గెలిచి చూపిద్దాం

### - జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కావాలన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఓడిన చోటే గెలిచి చూపిద్దాం, గతంలో నష్టపోయిన చోటే తిరిగి బలాన్ని పుంజుకోవాలి'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిద్దామంటూ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు, పార్టీ బలోపేతంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో కీలక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర ఎమ్మెల్యేలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత పార్టీ ఆయన కుటుంబానికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. గోపీనాథ్ సతీమణి సునీతమ్మ గెలుపు కోసం కేసీఆర్ నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పనిచేశారని ప్రశంసించారు. రేపు రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం, ఎమ్మెల్యే ఎన్నికల్లో వారు పడ్డ కష్టానికి మించి తాము పని చేస్తామని 'కాలికి బలపం కట్టుకొని తిరుగుతాం'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

#### రిగ్గింగ్ చేసి కాంగ్రెస్ గెలిచింది: కేటీఆర్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడి గెలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. దొంగఓట్లు, అక్రమాలతోనే కాంగ్రెస్ గెలిచింది అని ఆరోపించారు. కర్ణాటక నుంచి మనుషులను తెచ్చి దొంగ

2లో..

## కవిత ప్రశ్నకు

# సమాధానం చెప్పాలి

### - మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మీ ఇంటి ఆడబిడ్డ కవిత అడిగే ప్రశ్నలకు ముందుగా బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు తమ ఇంట్లో కుంపటిని రాష్ట్రమంతటా పెట్టవద్దని ఆయన వ్యాఖ్యానించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన

2లో..

## పార్టీ కార్యకర్తలకు బీజేపీ అధ్యక్షుడు హెచ్చరిక

### - ఇష్టారీతిన కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తామన్న రామచందర్ రావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్టీ కార్యకర్తలు ఇకపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే సస్పెండ్ చేస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన

2లో..

# కల్వకుంట్ల కవిత అరెస్ట్

- సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన
- సింగరేణి భవన్ ఎదుట ఆందోళనకు దిగిన కవిత
- కవితను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ నాయకులతో పాటు కవిత బుధవారం రోజున హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. ఈ క్రమంలోనే పోలీసులు కవితను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

2లో..

ప్రజాప్రశ్న



# మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడమే లక్ష్యం

తమకు నచ్చినట్లు ఉన్నాయని.... తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె సీఎంకు తెలియజేశారు. ఇందిరామహిళా శక్తి చీరలు ఇవ్వడం ద్వారా తమకు యూనిఫాం వచ్చిందనే సంతోషం ఉందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. ఈ చీరలు ధరించడం ద్వారా తమ సంఘాల మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు.

# పాట్నా డిప్యూటీ సీఎం కోసం హోరాహోరీ

సీఎంగా నియమించే అవకాశం ఉందని కూటమి నుంచి సమాచారం. దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. బీజేపీ నుంచి రేణు దేవి బీహార్‌లో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలిసిందే.

### జేడీయూ కోటా నుంచి ఎవరికి ఛాన్స్

సమాచారం ప్రకారం, జేడీయూ కోటా నుంచి చాలా మంది పాత మంత్రులను తిరిగి నియమించే అవకాశాలున్నాయి. వీరిలో బిజేంద్ర యాదవ్, విజయ్ కుమార్ చౌదరి, లేసీ సింగ్, జమా ఖాన్, శ్రవణ్ కుమార్, రత్నేష్ సదా మరియు మదన్ సహానీల పేర్లు ఉన్నాయి. కొత్త ముఖాల్లో జేడీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ కుష్వాహా , కలాధర్ మండల్‌లను మంత్రులుగా కానున్నారు. మరోవైపు, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం) నుంచి ఉపేంద్ర కుష్వాహా భార్య స్నేహ లతా మంత్రి రేసులో ఉన్నారు. హిందుస్థానీ అవామ్ మోర్చా (హమ్) నుంచి జాతీయ అధ్యక్షుడు సంతోష్‌ను తిరిగి మంత్రిగా నియమించే అవకాశమందిి. ఆయన మంత్రిగా కొనసాగుతున్నారు.

### డిప్యూటీ సీఎం రేసులో దిలీప్ జైస్వాల్

బీజేపీ కోటా నుంచి తిరిగి అవకాశం దక్కించుకునే పాత మంత్రులలో సామ్రాట్ చౌదరి, మంగళ్ పాండే, నితిన్ నవీన్, విజయ్ కుమార్ సిన్హా, నితీష్ మిశ్రా, రేణు దేవి, జనక్ రామ్‌ల పేర్లు ఉన్నాయి. కొత్త ముఖాల విషయానికి వస్తే, శ్రేయసి సింగ్, రమా నిషాద్‌లను మంత్రులుగా నియమించవచ్చు. బిహార్ బీజేపీ అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ సైతం డిప్యూటీ సీఎం రేసులో ఉన్నారు. విజయ్ కుమార్ సిన్హా డిప్యూటీ సీఎం, స్పీకర్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు పదవులకు పోటీలో ఉన్నారు. రామకృపాల్ యాదవ్ కూడా స్పీకర్ లేదా మంత్రి అవుతారని నేతలు చెబుతున్నారు. ప్రేమ్ కుమార్ కూడా స్పీకర్ పదవికి రేసులో ఉన్నారు.

# 'వోకల్ ఫర్ లోకల్' మంత్రం

సర్వ్ ఆల్" అనే ఆయన సందేశం అజరామరమని, బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో 100 గిర్ జాతి ఆవులను పేద కుటుంబాలకు ప్రధాని తన చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' ద్వారా పేదల జీవితాల్లో మార్పు తెస్తున్నామని వివరించారు. దేశం 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతోందని, దీనికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని స్వీకరించి, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలపడి 'ఆత్మనిర్భర్ భారత్' సాకారమవుతుందని పేర్కొన్నారు. సత్యసాయి బాబా ప్రేరణతో కరుణ, శాంతి మార్గంలో పయనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

# కల్వకుంట్ల కవిత అరెస్ట్

వివరాల్లోకి వెళ్తే.. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలని, వెంటనే మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని కవిత నిరసనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం రోజున హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ ముట్టడిలో కవిత, తెలంగాణ జాగృతి, హెచ్‌ఎంఎస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలంటూ ప్లకార్డులు పట్టుకుని కవిత నిరసన తెలిపారు. అలాగే కవిత రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో సింగరేణి భవన్ సమీపంలో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఆ తర్వాత కవిత, తెలంగాణ జాగృతి, హెచ్‌ఎంఎస్ శ్రేణులు పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.ఇక, ఇటీవల సత్తుపల్లి పర్యటించిన సందర్భంగా కవిత మాట్లాడుతూ సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు కాపడుకోడం కష్టమైందని తెలిపపారు. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం ఫైట్ చేస్తున్నామని తెలిపారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాని చెప్పారు. నవంబర్ 19న సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని తెలిపారు. అలాగే డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని, డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామని తెలిపారు.

# కవిత ప్రశ్నకు సమాధానం చెప్పాలి

కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తుమ్మల నాగేశ్వరరావు వంటి సీనియర్ నాయకులను వదులుకోవడం కేసీఆర్ చేసిన తప్పని ఆమె అన్నారు. ఆ ప్రభావం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యల నేపథ్యంలో తుమ్మల ఈరోజు పైవిధంగా స్పందించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.

ప్రత్తి కొనుగోలు చేయాలని ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెబుతున్నారని, మరోవైపు సీసీఐ నిబంధనలతో రైతులను ఇబ్బంది పెడుతోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎంఎస్‌పీకి పంటలు కొనే రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. 20 శాతం వరకు తేమ ఉన్నా పత్తి కొనాలని సీసీఐకి చెప్పినట్లు తెలిపారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# పార్టీ కార్యకర్తలకు బీజేపీ అధ్యక్షుడు హెచ్చరిక

మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో బీజేపీపై ఇతర పార్టీలు ఎవరు పోస్టులు పెట్టినా ప్రతి కార్యకర్త కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నకిలీ ఖాతాలతో బీజేపీ మీద పోస్టులు పెడుతున్నాయని ఆయన అన్నారు. తమపై తప్పుడు వార్త రాసిన పత్రికపై రూ. 5 కోట్ల పరువు నష్టం దావా వేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల మీద ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదని ఆయన అన్నారు.

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు కసరత్తు

త్వరలోనే మరోసారి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల రెండో వారంలో తెలంగాణ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం, అందుకు సంబంధించిన చర్యలకు సిద్ధం అయింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ ఎన్నికల సంఘం కసరత్తును మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా మళ్లీ సవరణ చేసేందుకు ఎస్ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

ఈనెల 20వ తేదీ నుంచి ఈనెల 23వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరణ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 20వ తేదీన ఓటర్ల నుంచి దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరించనుంది. ఆ తర్వాత అందులో ఉన్న తప్పులను సవరించనుంది. ఆ తర్వాత ఈనెల 21వ తేదీన ఓటర్ల దరఖాస్తులు స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కారించనున్నారు.ఇవన్నీ పూర్తి అయిన తర్వాత ఈనెల 23 వ తేదీన తుది ఓటర్ల జాబితాతో పాటు ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ తరుణంలో తెలంగాణలో డిసెంబరు రెండో వారంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. డిసెంబర్ నెలాఖరులోపు రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు సమాచారం. డిసెంబరు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనుండటంతో ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల నగారా మోగించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే దృష్టి పెట్టాయి.

# ఓడిన చోటే గెలిచి చూపిద్దాం

ఓట్లు వేయించుకున్నారంటూ ధ్వజమెత్తారు. షేక్ పేట, ఎర్రగడ్డ వంటి పోలింగ్ బూత్‌లలో రిగ్గింగ్ చేశారని మండిపడ్డారు. పోలీసులను అడ్డం పెట్టుకుని, డబ్బు, మద్యం పంచి గెలిచారని, ఇది నైతిక గెలుపు కాదని అన్నారు. వ్యక్తిగత విషాదంలో ఉన్నా మాజీమంత్రి హరీష్ రావు పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.

### ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లోపు సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని ఆ వెంటనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని 407 బూతుల్లో ఒక్కో బూత్ కు 10 మంది చొప్పున, మొత్తం 4 వేల మందితో పటిష్టమైన సైన్యాన్ని నిర్మించుకోవాలని సూచించారు. గతంలో నష్టపోయిన చోటే తిరిగి బలాన్ని పుంజుకోవాలని, ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి అనే సామెతను గుర్తు చేస్తూ కేటీఆర్ కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు. ప్రజల సమస్యలపై ఇప్పటి నుంచే పోరాటం మొదలుపెట్టాలని రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్, పార్టీ కార్యాలయాలు కార్యకర్తలకు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, ఏ కష్టం వచ్చినా పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు.

### నైతిక విజయం బీఆర్ఎస్‌దే: హరీశ్ రావు

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలపై బీఆర్ఎస్ నాయకులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పోరాటస్ఫూర్తితో పనిచేసిన కార్యకర్తలదే నైతిక విజయమని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18,000 ఓట్లు మాత్రమే వచ్చిన జూబ్లీహిల్స్‌లో, ఈ ఉపఎన్నికలో 75,000 ఓట్లు సాధించడం అనేది కార్యకర్తల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం సాంకేతికంగా గెలిచి ఉండవచ్చని, కానీ నైతిక విజయం మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి సునీతమ్మదేనని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని గుర్తించిన కాంగ్రెస్, చివరి నిమిషంలో హడావుడిగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడాన్ని గుర్తు చేశారు. ఇది బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని వ్యాఖ్యానించారు.'అప్పుడప్పుడు అనైతిక విజయం, అధర్మం కూడా గెలుస్తూ ఉంటుంది. కానీ అంతిమ విజయం ధర్మానిదే'అంటూ మాజీమంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. దుబ్బాక, హుజూరాబాద్ ఎన్నికల్లోనూ తాత్కాలికంగా ఓటమి ఎదురైనా, ఆ తర్వాత జరిగిన పరిణామాలు గెలుపును అందించాయని మాజీమంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు.

### కేసీఆర్ త్వరలోనే సీఎం అవుతారు: హరీశ్ రావు

త్వరలోనే కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మాజీమంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. కేటీఆర్,తలసాని శ్రీనన్న సహా తామంతా కార్యకర్తలకు కుటుంబ సభ్యులుగా అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికల కోసం కలిసి పనిచేసి మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకుందామని మాజీమంత్రి హరీశ్ రావు పిలుపునిచ్చారు.

### కార్యకర్తలు అధైర్యపడొద్దు: మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఉపఎన్నిక ఫలితాలపై అధైర్యపడొద్దని మాజీంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు. అధికార పార్టీ దుర్వినియోగం, పోలీసుల జోక్యం, విచ్చలవిడి డబ్బు పంపిణీ ఫలితాన్ని ప్రభావితం చేశాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని, మార్కెట్లో డబ్బు లేకపోవడంతో పండుగల సమయంలో కూడా వ్యాపారం జరగట్లేదని ఆయన విమర్శించారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. ప్రజలు 'ఆరు గ్యారెంటీలను 420 హామీలు'గా భావిస్తున్నారని నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రలోభాలకు గురయ్యారని అభిప్రాయపడ్డారు. రూ.150 కోట్లు ఖర్చు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడానికి ఈ ఎన్నికను గెలిచారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుత ఫలితం ఓటమి కాదని కేటీఆర్, హరీష్ రావుల నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రోడ్ల మీదకు తీసుకొచ్చామని తెలిపారు.

రాబోయే రెండేళ్ల తర్వాత బలమైన 'తుఫాను' వస్తుందని, అప్పుడు కాంగ్రెస్ ఉనికి ఉండదని జోస్యం చెప్పారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండి, బూత్ కమిటీలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.

# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

విధ్వంసానికి గురైంది. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. రైతు సంక్షేమంపై మా చిత్తశుద్ధికి ఈ నిధుల విడుదలే నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు.

### పంచ సూత్రాలతో వ్యవసాయ ప్రగతి

వ్యవసాయ రంగం అభివృద్ధికి తన ప్రభుత్వం ఐదు కీలక సూత్రాలతో పనిచేస్తోందని చంద్రబాబు వివరించారు. "నీటి భద్రత, ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహాయం అనే పంచ సూత్రాలతో రైతే రాజుగా ఉండే రాష్ట్రాన్ని నిర్మిస్తాం," అని తెలిపారు.

1. నీటి భద్రత: "నీరు సమృద్ధిగా ఉన్నచోటే అభివృద్ధి సాధ్యం. రాయలసీమ కష్టాలు నాకు తెలుసు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చి ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నదే నా సంకల్పం. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు, హంద్రీనీవా ద్వారా రాయలసీమకు నీరందించాం.

సముద్రంలోకి వృథాగా పోయే గోదావరి జలాలను సీమకు తరలించి జలాశయాలు నింపాం. భూగర్భ జలాలు పెంచడం వల్ల ఒకప్పుడు 100 అడుగుల లోతులో ఉన్న నీరు, ఇప్పుడు 7.3 మీటర్లకే అందుబాటులోకి వచ్చింది. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉండటం వల్లే ఇది సాధ్యమైంది" అని సీఎం వివరించారు.

2. ప్రకృతి సేద్యం: "ప్రపంచవ్యాప్తంగా ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించి ప్రకృతి సేద్యం వైపు మళ్లాలి. రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతుండగా, మరో 6 లక్షల ఎకరాలను దీని పరిధిలోకి తెస్తున్నాం. దేశంలోనే 18 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసే ఏకైక రాష్ట్రంగా ఏపీ నిలవబోతోంది. పంజాబ్‌లో అధిక ఎరువుల వాడకంతో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఆ పరిస్థితి మనకు రాకూడదు" అని హితవు పలికారు.

3. టెక్నాలజీ వినియోగం (అగ్రిటెక్): "సాగులో డ్రోన్లు, శాటిలైట్ల వినియోగాన్ని పెంచుతాం. రాయలసీమలో డ్రోన్, స్పేస్ సిటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా భూసార పరీక్షలు, వాతావరణ మార్పులు, పంటల డిమాండ్ వంటి వివరాలను రైతులకు అందిస్తాం. టెక్నాలజీతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది, ఆదాయం పెరుగుతుంది. డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు 100%, రాయలసీమ-ప్రకాశం జిల్లాల్లో 90%, కోస్తాలో 70% సబ్సిడీని పునరుద్ధరించాం" అని తెలిపారు.

4. ఫుడ్ ప్రాసెసింగ్: "రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తున్నాం. సీఐఐ సదస్సులో రూ.13 వేల కోట్ల పెట్టుబడులతో 38 పరిశ్రమలకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా, కోస్తాను ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. అరకు కాఫీ నుంచి కోనసీమ కొబ్బరి వరకు అన్ని ఉత్పత్తులకు ప్రపంచస్థాయి గుర్తింపు తెస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

5. ప్రభుత్వ సహాయం: "విపత్తులు సంభవించినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా రైతులను ఆదుకుంటాం. కూటమి ప్రభుత్వం వచ్చాక విపత్తుల నష్టపరిహారంగా రూ.310 కోట్లు చెల్లించాం. మొంథా తుఫాను నష్టపరిహారాన్ని కూడా త్వరలోనే అందిస్తాం. రూ.15,955 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నాం" అని తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లు

"గత ఐదేళ్ల విధ్వంస పాలనకు చరమగీతం పాడి ప్రజలకు స్వేచ్ఛనిచ్చాం. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలతో పాటు, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో అగ్నిప్రమాదం

దుబ్బాక, : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ విద్యుత్తు కార్యాలయంలోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో అగ్నిప్రమాదం జరిగింది. రిపేర్ సెంటర్ పైనున్న విద్యుత్తు తీగల నుంచి నిప్పు రవ్వలు రాలిపడటంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తమైన సిబ్బంది.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో మంటలను అదుపు చేసింది. మంటలను త్వరితగతిన అదుపుచేయడంతో రిపేర్ కేంద్రంలో భారీ ఆయిల్ డ్రమ్ములు, ట్రాన్స్‌ఫార్మర్ నిల్వకు ప్రమాదం తప్పింది.

# ఆర్టీసీ బస్సు ఇంజన్లో లోపం, ప్రయాణికులకు ఇక్కట్లు

నాగర్‌కర్నూల్, : పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో హైదరాబాదు నుండి కొల్లాపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఇంజన్లో లోపం తలెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డ్రైవర్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం, ఇంజన్లో సాంకేతిక సమస్య కారణంగా బస్సు ఆగిపోయింది. ఈ సంఘటనపై బస్సు యజమానులు స్పందించి, ప్రజా రవాణాలో ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఆర్టీసీ అధికారులు యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, తక్షణమే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు కొట్టుకుపోయి నెల అయ్యింది... పట్టించుకోరా.?

అచ్చంపేట, : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్దాపూర్ ప్రధాన రహదారి భారీ వర్షానికి సగానికి పైగా కొట్టుకుపోయి పెద్ద గోతి ఏర్పడింది. రోడ్డు ధ్వంసమై నెల రోజులు కావస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిరోజూ వందలాది వాహనాలు ప్రమాద భయం గుప్పెట్లో ప్రయాణిస్తున్నాయని, అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# చేవెళ్లలో ఘనంగా ఇందిరాగాంధీకి నివాళులు

మహేశ్వరం, : మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్ల పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు, అభివృద్ధి పనులు, సంస్కరణలు అందరికీ ఆదర్శమని, దేశ సమగ్రతను కాపాడటంలో ఆమె ఎప్పుడూ వెనక్కి తగ్గలేదని అన్నారు.

# షాద్ నగర్‌లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

షాద్‌నగర్, : గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.

భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.

# మాదాపూర్ తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ

జూబ్లీహిల్స్, : హైదరాబాద్ మాదాపూర్ డివిజన్‌లోని తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ పనులను చేపట్టిన హైడ్రా ప్రయత్నాలను అభినందిస్తూ స్థానిక ప్రజలు, విద్యార్థులు బుధవారం మానవహారం నిర్వహించారు. మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఏఎస్ అధికారి పై కలెక్టరేట్లో ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం,: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని మంగళ్‌పల్లిలో తన 13 గుంటల భూమిని ఒక ఐఏఎస్ అధికారి ఆక్రమించారని కేఎస్ఎన్ రెడ్డి బుధవారం కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, ఐఏఎస్ అధికారి తన పలుకుబడితో అధికారులను కూడా ప్రస్తావిస్తున్నారని ఆయన వాపోయారు. తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# బోడుప్పల్లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



మేడ్చల్, : భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బోడుప్పల్ నగరపాలకసంస్థ ఇందిరానగర్ చౌరస్తాలో ఆమె విగ్రహానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ లు పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళా, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారంతో వ్యాపారి పరారీ.. దుకాణం ఎదుట బాధితుల ఆందోళన

వికారాబాద్, : వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో ఓ వ్యాపారి బంగారంతో పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బాధితులు దుకాణం ఎదుట ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌కు చెందిన నరేందర్‌చౌదరి అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా.. కుల్కచర్లలో అజయ్ జ్యువెలరీ పేరిట బంగారం దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. కొందరు స్థానికులు తమ అవసరాలకు ఆ దుకాణంలో బంగారం తాకట్టు పెట్టి డబ్బు తీసుకోవడం, మరోవైపు తమకు కావాల్సిన బంగారు ఆభరణాల తయారీకి డబ్బు చెల్లించారు. అయితే శనివారం నుంచి దుకాణం మూసి ఉండటంతోపాటు నరేందర్‌చౌదరి ఫోన్ స్విచ్‌ఆఫ్ రావడంతో వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది. దీంతో చెరువు ముందలి తండాకు చెందిన రఘునాయక్ అనే వినియోగదారుడు పోలీసులను ఆశ్రయించాడు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలకు సోయం బాపూరావు పిలుపు



ఆదిలాబాద్, : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పిలుపునిచ్చారు. బుధవారం సిరికొండ మండల వాసులు ఆదిలాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలపై చర్చించారు. ఈ సమావేశంలో మాధవ్ పటేల్, ఇమామ్, భూపతి, బాజిరావు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత పెరిగింది, ఉష్ణోగ్రతలు పడిపోయాయి

బోథ్, : ఆదిలాబాద్ జిల్లాలో గత కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి చల్లని గాలులు వీస్తూ, తెల్లవారుజామున 4 నుంచి 6 గంటల మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లో ఈ చలి ప్రభావం అధికంగా ఉంది. ఆదిలాబాద్ 12 డిగ్రీలు, జైనథ్ 12 డిగ్రీలు, బేల, బీంపూర్ లో అత్యల్పంగా 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి నుంచి ఉపశమనం పొందడానికి గ్రామాలలో ఎక్కువ శాతం ప్రజలు మంటలు వేసుకుంటున్నారు.

## ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

నిర్మల్, : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 'ఉక్కు మహిళ'గా దేశాన్ని సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కాంగ్రెస్ నాయకుడు సంతోష్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ లోని ప్రజాసేవ భవన్‌లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆశయాలు, ఆకాంక్షల కోసం కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## రైతుల సమస్యలపై 21న జాతీయ రహదారి దిగ్బంధనం

ఖానాపూర్, : రైతుల సమస్యలపై ఈనెల 21న జరిగే జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమం "హలో రైతు చలో బోరజ్" ధర్నాకు రైతులు తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం అంకోలి, తంతోలి, చిట్యాల బోరి గ్రామాలలో పర్యటించి కార్యక్రమ కరపత్రాలు విడుదల చేశారు. రైతులు పెద్ద మొత్తంలో ఈ నిరసనలో పాల్గొనాలని కోరారు. నాయకులు సేవ్వ జగదీష్, కనక రమణ, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్వామి వివేకానంద ఆదర్శం: అడిషనల్ కలెక్టర్

ముథోల్, : ఆదిలాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వివేకానంద 164వ జయంతి సందర్భంగా, శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజనుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, వివేకానందుని జీవితం-సందేశంపై విద్యార్థులకు నిర్వహించనున్న పోటీ పరీక్షల పోస్టర్లను బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, సభ్యులు లంక హన్మండ్లు, గంద్రత్ సాయి, గణేష్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన పత్తి కొనుగోళ్లు



కరీంనగర్, : ఈ నెల 17 నుంచి నిలిచిపోయిన పత్తి కొనుగోళ్లు, సీసీఐ అమలు చేస్తున్న కఠిన నిబంధనలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో జమ్మికుంట మార్కెట్‌లో నేటి నుంచి పత్తి కొనుగోలు యథావిధిగా జరుగుతుందని మార్కెట్ ఛైర్‌పర్సన్ స్వప్న తెలిపారు. ఈ చర్చల ఫలితంగా రైతులు తమ పత్తిని అమ్ముకోవడానికి మార్గం సుగమమైంది.

## 266 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

హుజూరాబాద్, : హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్, బుధవారం, 19-11-2025న వీణవంక మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ హై స్కూల్స్, కేజీబీవీ, మోడల్ స్కూల్ లలో చదువుతున్న 266 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పురుషుల దినోత్సవం నాడు వెలుగులోకి

మానకొండూరు, : అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా, తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో కుటుంబాల పోషణ కోసం కష్టపడుతున్న కూలీల జీవితాలను ఈ కథనం వివరిస్తుంది. సూతారి, ఇటుక బట్టీలు, అమాలి వంటి పనులు చేస్తూ, పిల్లలను చదివిస్తున్న వారి కష్టాలను ఈ వీడియోలో చూపించడం జరిగింది. వారి శ్రమ, అంకితభావం కుటుంబాలను ముందుకు నడిపిస్తున్నాయి.

## ఇందిరా గాంధీ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలి

చొప్పదండి, : భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

వేములవాడ, : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందని తెలిపారు. బుధవారం రుద్రంగి మండలం మానాల గ్రామం నుంచి పలు పార్టీల నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం విజయవంతంగా కొనసాగుతోందని ఆయన అన్నారు.

## సిఐటియు మహాసభలు విజయవంతం చేయండి

సిరిసిల్ల, : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కోరేం గ్రామంలో బుధవారం జిల్లా సిఐటియు మహాసభల కరపత్రం హమాలి కార్మికుల ఆధ్వర్యంలో పోస్టరు విడుదల చేశారు. ఈ మహాసభలలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వ్యాపారవేత్తలు, బిల్డర్లు, రైస్ మిల్ యాజమాన్యాలు, రియల్ ఎస్టేట్ దారులు, మేధావులు, మానవతవాదులు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి గురిజాలా శ్రీధర్, మేకల ఇస్తారి, మేకల శ్రీను, మేకల మహేందర్, సంబు విలెందర్, పల్ల అశోక్, సేవాళ్ళ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో శివపార్వతుల కళ్యాణం:



ఖమ్మం, : పవిత్ర కార్తీక మాసంలో మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. మేడూరు కిరణ్ ఆచార్యులు, మేడూరు కిషోర్ ఆచార్యులు అర్చకులుగా వ్యవహరించారు. గోరంట్ల శ్రీనివాస్ చౌదరి, మంజుల దంపతులు, వేముల రమేష్ బాబు, కవిత దంపతులు కళ్యాణాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు శివనామస్మరణతో ఆలయం మారుమోగింది.

## మావోయిస్టు అగ్రనేత హెడ్మా ఎన్కౌంటర్ బూటకం

పాలేరు, : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, మావోయిస్టు అగ్రనేత హెడ్మా ఎన్కౌంటర్ బూటకమని ఆరోపించారు. మావోయిస్టు అగ్ర నాయకులు తిరుపతి దేవుజాలతో పాటు 50 మంది మావోయిస్టుల ఆచూకి తెలపాలని, వారిని బేషరతుగా కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తూ బుధవారం తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో నిరసన చేపట్టారు. మావోయిస్టుల ఎన్ కౌంటర్ బీజేపీ ప్రభుత్వం ఆడుతున్న నాటకమని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వైరా, : కొణిజర్ల మండలంలోని పల్లిపాడు-వైరా జాతీయ రహదారిపై ఊప్పుడు మిల్లు వద్ద సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన అతన్ని 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు తెలిపారు.

## ధ్రువపత్రాల కోసం దళారులను ఆశ్రయించొద్దు

మధిర, : కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఒక ప్రకటనలో, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని, దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే పత్రాలను జారీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జనన, మరణ పత్రాల కోసం నేరుగా సంబంధిత విభాగంలో దరఖాస్తు చేసుకోవాలని, రాష్ట్రం పేరుతో ధ్రువీకరణ పత్రానికి, మీసేవ ఆన్లైన్ ద్వారా పాత సర్టిఫికెట్ నకలుకు, పెద్ద అక్షరాలతో పొందుటకు, పేరు మార్పు/ చేర్పులకు, పిన్ కోడ్ నంబరు, డిజిటల్ సంతకాలకు ఎటువంటి నోటరీ అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## చైతన్యంతోనే సమాజ మార్పు సాధ్యం

సత్తుపల్లి, : కూసుమంచిలో జరిగిన పీడీఎస్యూ పాలేరు డివిజన్ మహాసభలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గంధసిరి మల్లయ్య మాట్లాడుతూ, చైతన్యంతోనే సమాజ మార్పు సాధ్యమని అన్నారు. శాస్త్రీయ విద్యా సాధనకు, అందరికీ సమానమైన విద్య అందించటం కోసం విద్యార్థి సంఘాలు పాలక వర్గాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పాలేరు డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీను అధ్యక్షుడిగా, రఘు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు మణికంఠ, ప్రసన్న, రవి, మహేష్, నిహారిక, జశ్వంత్, సునీల్, గోపి, వీరబాబు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి

పాలకుర్తి, : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరా ప్రియదర్శిని గాంధీ జయంతోత్సవ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయకత్వంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ త్యాగనిరతిని కొనియాడుతూ, 'ఇందిరా గాంధీ అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు.

## న్యాయం చేయాలని వాటర్ ట్యాంక్ ఎక్కిన మహిళ

వరంగల్ ఈస్ట్, : మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో , భూ వివాదంలో ఎస్సై తమకు న్యాయం చేయలేదని ఏకాంత అనే మహిళ బుధవారం వాటర్ ట్యాంక్ ఎక్కింది. తన భర్త ప్రసాద్ తల్లిదండ్రులకు సంబంధించిన భూమి వివాదంలో రెండు నెలల క్రితం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆమె ఆరోపించింది. న్యాయం చేయకపోతే వాటర్ ట్యాంక్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని ఆమె హెచ్చరించింది.

## నర్సంపేటలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

### రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అమలు

నర్సంపేట, : నర్సంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (%=దీూఖ%) కింద డాక్టర్ రవీందర్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయడంతో పాటు, చిన్నపాటి అనారోగ్యాలకు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఐ. రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళి

వరంగల్ వెస్ట్,: కాజీపేట మండలం మడికొండ చౌరస్తాలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్ల మోహన్, వసుకుల నాగరాజులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘు చందర్, బిల్లా రవీందర్, గుర్రం జ్యోతి, రజిని, వసుకుల శ్రీను, అమర్నాథ్, విజయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వెంకటాపురం 'ఇసుక లారీ లను అడ్డుకున్న గ్రామస్తులు

ములుగు, : ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామం వద్ద బుధవారం గ్రామస్తులు ఇసుక లారీలను అడ్డుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వందల సంఖ్యలో వస్తున్న లారీలతో దుమ్ము ధూళి ఇళ్లలోకి చేరుతోందని, దీనివల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధిక లోడ్లతో వస్తున్న లారీలు రహదారులు, బ్రిడ్జిలను ధ్వంసం చేస్తున్నాయని, రోడ్లపై గుంతలు ఏర్పడటంతో అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతోందని గ్రామస్తులు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు సౌర వెలుగులు

వర్ధన్నపేట, : ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్తు బిల్లుల భారం తగ్గించడమే లక్ష్యంగా సౌర వెలుగులకు జిల్లాలో శ్రీకారం చుట్టారు. దీనికోసం కార్యాలయాల భవనాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీ స్థలాల వివరాలను ఇటీవల విద్యుత్తు శాఖ అధికారులు సేకరించారు. పెంకులు, రేకులతో కూడినవి కాకుండా సీసీ స్లాబ్ వేసి ఉన్న భవనాలు, వాటి విస్తీర్ణం వివరాల నివేదికను రెడ్కో సంస్థకు పంపించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి అనుమతులు రానున్నాయి. కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి, సౌర విద్యుత్తును వినియోగించుకోవడంతో పాటు మిగిలిన యూనిట్లను ట్రాన్స్‌కోకు విక్రయించి, ఆదాయం పొందే అవకాశం కూడా ఉండనుంది.

## ఘనవ్యర్థాల నిర్వహణ ఇక పురపాలికలదే

పరకాల, : పురపాలికల్లో రోజు టన్నుల కొద్దీ చెత్త వెలువడుతోంది. ఒకప్పుడు వీధులు, కూడళ్లు, దారులు, కాల్వలే చెత్త కుండీలు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ఇంటింటి నుంచి చెత్త సేకరణ, డంపుయార్డులకు తరలింపు జరుగుతోంది. ఒక సమస్య పోతే మరో సమస్య ఎదురైంది. నిత్య అవసరాల్లో పెరిగిన ప్లాస్టిక్ వినియోగంతో, ప్రమాదకర రీతిలో చెత్తగుట్టలు పోగయ్యాయి. సమస్య నివారణకు స్వచ్ఛభారత్ మిషన్ 2.0(అర్బన్) పథకం ద్వారా డంపుయార్డుల ఆధునిక్రీకరణకు నిధులు ఇవ్వనున్నారు. జీరోవేస్ట్ యార్డు లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలోని పాత పురపాలికల డంపుయార్డుల్లో ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు.

## మెదక్‌లో అభివృద్ధి పనుల పురోగతిపై ఎంపీ కీలక సూచనలు

మెదక్, : మెదక్ కలెక్టరేట్‌లోని ఐడిఓసి మీటింగ్ హాల్‌లో బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షతన జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ అభివృద్ధి పనుల పురోగతి, నిధుల వినియోగంపై చర్చించారు. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చేలా పథకాలను వేగంగా అమలు చేయాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపాలిటీలో వరల్డ్ టాయిలెట్ డే నాడు ప్రత్యేక శుభ్రత చర్యలు



నర్సాపూర్, : మెదక్ జిల్లాలో, వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మెదక్ మున్సిపాలిటీ చిల్డ్రెన్స్ పార్క్ టాయిలెట్‌లో మాస్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించింది. పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ, మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు కలిసి పార్క్ పరిసరాల్లో చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు చేపట్టారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## ఆవుల రాజిరెడ్డి పరామర్శ అత్తపూర్ కుటుంబాలకు కాంగ్రెస్ అండ

సిద్దిపేట, : మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని అత్తపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన అనారోగ్య మరణాలతో బాధపడుతున్న కుటుంబాలను నిర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. క్లిష్ట సమయంలో తమ సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన మద్దతు అందిస్తామని రాజిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు కేరళ పోలీసు అధికారి అసభ్య సైగలు

గజ్వేల్, : ఏటా లక్షలాది మంది అయ్యప్ప భక్తులు శబరిమల ఆలయాన్ని దర్శించుకుంటారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన భక్తులు శబరిమల వెళ్లినప్పుడు, క్యూ ఎక్కడ అని అడిగినందుకు ఒక కేరళ పోలీసు అధికారి ప్యాంట్ జిప్ తెరిచి అసభ్యకరంగా సైగలు చేశాడని భక్తులు ఆరోపించారు. ఈ సంఘటనపై భక్తులు ఆందోళన వ్యక్తం చేయడంతో, ఇతర సిబ్బంది ఆ అధికారిని అక్కడి నుంచి తరలించినట్లు తెలిపారు.

## హుస్నాబాద్: రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలి

హుస్నాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు రూ. 500 బోనస్ డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలని బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జున్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడుతూ, హుస్నాబాద్ సింగిల్ విండో పరిధిలో దాదాపు పదివేల క్వింటాళ్ల వరకు రైతులకు బోనస్ డబ్బులు చెల్లించలేదని ఆయన తెలిపారు.

## సెల్ పాయింట్ అసోసియేషన్

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- సంఘం బలోపేతం,సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తా**

**- నూతన అధ్యక్షుడు : కోనమ్మగారి రాము**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం నిర్వహించగా,నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కోనమ్మగారి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా - పబ్బా ప్రవీణ్,ఉపాధ్యక్షులుగా - అంబటి మహేష్,నేరెళ్ళ సాయికోశాధికారిగా - నాగుల వెంకటేశం,సంయుక్త కార్యదర్శులుగా - తాటికొండ శ్రీనివాస్,చేపూరి ప్రణవ్,సాదిక్,బత్తిని సంతోష్,కార్యవర్గ సభ్యులుగా - ఏదిగా తిరుపతి, డెబ్బెటి సంతోష్,సాయి,సురేందర్, షఫీ, పెంట రాజు,సలహాదారులుగా - మంచాల శ్రీనివాస్,సిరిపురం శ్రీనివాస్,యెల్ల మల్లేశం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కోనమ్మగారి రాము మాట్లాడుతూ సంఘం బలోపేతం, సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## హాలో మాల - చలో ఢిల్లీ...

# రాజ్యాంగ హక్కుల సాధనకు పిలుపు

**మాల మహానాడు నేతలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో "హలో మాల - చలో ఢిల్లీ" సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కిషోర్ మూలే, చందుర్తి మండల అధ్యక్షుడు యేసుకుమార్, బోయినిపల్లి మండల అధ్యక్షుడు ర్యాకం రాజేష్, బొలుమాల శంకర్,తదితరులు పాల్గొన్నారు.జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు నవంబర్ 26న ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమం జరగనున్నట్లు నాయకులు తెలిపారు. మాలల రాజ్యాంగ హక్కుల సాధనకై 12 ముఖ్య డిమాండ్లను ప్రకటించారు. వీటిలో

**- జీఓ 99 రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి**
**- ఎస్సీ రిజర్వేషన్‌ను 20 శాతానికి పెంచాలి**
**- కొత్త పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి**
**- కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి**
**- ఎస్సీ/ఎస్టీపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి**

- అట్రాసిటీ చట్టంపై ప్రభావం చూపుతున్న 41 సిఆర్పి సెక్షన్‌ను తక్షణమే రద్దు చేయాలి.మాలలు రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ,మండల మాల సభ్యులు కాడే భాస్కర్, నీరటి ప్రదీప్ కుమార్, యాద రామస్వామి, మందాల వంశీ, జంబూక ఆనంద్, మండల నరేష్, యాద ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటు తో చేనేత కార్మికుడు మృతి

## - ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేత వస్త్ర పరిశ్రమ కార్మికుడు కోడం నరేందర్ (42) ఉపాధి నిమిత్తం మహారాష్ట్రలోని భీవండి ప్రాంతంలో ఉన్న ఓ చేనేత పరిశ్రమలో పనిచేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి నరేందర్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.నిరుపేద కుటుంబానికి చెందిన నరేందర్ మరణంతో కుటుంబంలోనే కాకుండా స్వస్థలం సిరిసిల్లలో కూడా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య, ఒక పాప, ఒక బాబు ఉన్నారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన వ్యక్తి ఆకస్మిక మృతి చెందగా వారు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.ఈ నేపథ్యంలో నరేందర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూప్రభుత్వ పక్షాన తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ స్పందించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. తమ కుటుంబాన్ని ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విశ్వాసంతో మృతుని కుటుంబ సభ్యులు వేచి చూస్తున్నారు.

## బోయినిపల్లి లోనే గురుకుల

# పాఠశాలను కొనసాగించాలి

**- మండల కేంద్రంలో శాశ్వత గురుకుల భవనాన్ని నిర్మించాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే చొరవ చూపాలని విజ్ఞప్తి**

**- బీఎస్పీ కరీంనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి : మాంకాలి తిరుపతి**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లికి మంజూరైన గురుకుల పాఠశాలను వరుసగా వేరువేరు ప్రాంతాలకు తరలించడం సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి అభిప్రాయపడ్డారు. గతంలో రుక్మాపూర్,విలాసాగర్, వేములవాడలో నడిచిన ఈ పాఠశాలను ఇప్పుడు గంగాధరకి మార్చే ప్రయత్నం జరుగుతుందనే విషయంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయినిపల్లిలో పాఠశాల నడపడానికి అవసరమైన భవనాలు,సౌకర్యాలు లేవన్న అధికారుల వైఖరి ప్రశ్నార్థకమని తిరుపతి అన్నారు. ఇప్పటికే ఒకసారి స్థల పరిశీలన జరిగినందున శాశ్వత భవనం నిర్మించి గురుకులాన్ని బోయినిపల్లి మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని కోరారు.అవసరమైతే బోయినిపల్లి హైస్కూల్ ప్రాంగణం లేదా నర్సింగాపూర్ పాఠశాలను కూడా ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చని సూచిస్తూ, గురుకులాన్ని బోయినిపల్లిలోనే ఉంచేలా వెంటనే చర్యలు తీసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కు విజ్ఞప్తి చేశారు.

## రంగస్థలం - సినిమా వరకు

# వారాల దేవయ్య ప్రస్థానం హర్షణీయం

**- ఉద్యమ కళాకారుల కమిటీ మండలాధ్యక్షులు**
**: మొగులోజి లక్ష్మీరాజం**

**- బంగారు నంది అవార్డు గ్రహీత వారాల**
**దేవయ్యకు ఘన సన్మానం - శుభాకాంక్షలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో మండల ఉద్యమ కళాకారుల కమిటీ అధ్యక్షులు మొగులోజి లక్ష్మీరాజం ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల కళాకారుడు,బంగారు నంది అవార్డు గ్రహీత వారాల దేవయ్యకు ఘన స్వాగతం పలికి,ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల హైదరాబాద్ శ్వేత ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సత్య సాయి కాన్ఫరెన్స్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో "గేమ్ చేంజర్" సినిమాలో చేసిన పాత్రకు గుర్తింపుగా దేవయ్యకు బంగారు నంది అవార్డు లభించడంతో ఈ సన్మానాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు మొగులోజి లక్ష్మీరాజం మాట్లాడుతూ, "వారాల దేవయ్య మన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతిభకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్. గ్రామీణ రంగస్థల కళాకారుడిగా ఆయన ప్రస్థానాన్ని ప్రారంభించి సినిమా ప్రపంచంలో సత్తా చాటుతూ బంగారు నంది వంటి అత్యున్నత పురస్కారం అందుకోవడం జిల్లాకు ఎంతో గర్వకారణం. ఆయన సాధన యువతకు ప్రేరణ" అని కొనియాడారు.అలాగే మండల కమిటీ కార్యదర్శి బిల్ల వెంకట్ నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ద్వితీయ చంద్, కోశాధికారి చిలుముల రమేష్,దండు రాజమల్లయ్య, సావనపల్లి లచ్చయ్య, మెరుపుల గంగాధర్, మోగులోజి ఆంజనేయులు, రంగస్థల నటుడు వేములవాడ దుర్గయ్య,తదితర మండల ఉద్యమ కళాకారులు దేవయ్యను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమంలో శ్రీ. శ్రీ. శ్రీ. ముక్తానంద స్వామీజీ దేవయ్యకు ఆశీస్సులు అందజేయగా, కార్యక్రమం ముగింపులో అధ్యక్షులు మొగులోజి లక్ష్మీరాజం మండల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## సెస్ లో ఏం జరుగుతోందో

# ఎట్లా జరుగుతుందో.?

**రెండు రోజులు వరసగా విజిలెన్స్ దాడులు**

**జిల్లాలో కలకలం రేపుతున్న విజిలెన్స్ దాడుల వ్యవహారం**




సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) "ది సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ"(సెస్) కు దేశంలోనే ప్రగతి పథంలో నడుస్తున్న సహకార సంస్థగా పేరు ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతాంగానికి, ప్రతిష్టాత్మకమైన సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు విద్యుత్ సేవలను అందిస్తూ జిల్లాలో ఆయా రంగాల అభివృద్ధికి విద్యుత్ సేవలు అందిస్తున్న సంస్థగా సెస్ కు పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ఇటీవల చర్చనీయా అంశంగా మారుతున్న "సెస్ "పరిణామాలు అంశాలపై ప్రజా ప్రశ్న ప్రత్యేకం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార రంగంలో సేవలను అందిస్తున్న" సెస్ "సంస్థ గురించి అందరికీ తెలిసిందే. గడిచిన రెండు రోజులుగా సెస్ కార్యాలయంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేస్తుండడం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల సెస్ చైర్మన్ పై అనేక కథనాలు మీడియాలో చర్చనీయంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ విషయంలో సెస్ చైర్మన్ మీడియా ముఖంగా అలాంటిదేమీ జరగలేదంటూ తనపై కావాలని ఆరోపణలు చేస్తున్నారంటూ ప్రకటించారు. అయితే గడిచిన రెండు రోజులుగా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సెస్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించడం జిల్లాలో చర్చని అంశంగా మారింది. ఇప్పటివరకు అధికారులు ఇలాంటి సమాచారాన్ని ప్రకటించకపోవడంతో విద్యుత్ వినియోగదారులను సందేహాలు వెంటాడుతున్నాయి. ఆకస్మిక తనిఖీల వెనుక ఆంతర్యం ఏమిటన్నది ఇప్పుడు జిల్లాలో చర్చనీయంశంగా మారింది. అసలు సెస్ లో ఏం జరుగుతుందో హాట్ టాపిక్ మారింది.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి కేసు నమోదు



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) వెంకటాపూర్ గ్రామానికి చెందిన లంబ రాములు (51) పురుగుల మందు తాగి బుధవారం మరణించినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. రాములు వ్యవసాయం, పాల వ్యాపారం చేస్తుండేవాడు గత 3 సంవత్సరాల నుండి లంబ రాములు మతిస్థిమితం సరిగా లేక ఏ పని చేయలేక ఉంటున్నాడని, 2024 సంవత్సరం ఆగస్టు నెలలో లంబ రాములు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి కొద్దిరోజుల తర్వాత మళ్లీ వచ్చినాడని,

కుటుంబ సభ్యులు లంబ రాములుని కరీంనగర్, సిరిసిల్ల హాస్పిటల్లో చూపించగా కొంత వరకు నయమైనదని, ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో పురుగుల మందు తాగగా ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ లో చికిత్స జరిగినది. తేదీ 18 11 2025 రోజున ఉదయం 9 గంటల సమయంలో ఫిర్యాది సిరిసిల్లకు వెళ్లగా, పిర్యాది కొడుకు స్కూలుకు వెళ్లగా

లంబ రాములు ఒక్కడే ఇంటి వద్ద ఉన్నాడు. తిరిగి అదే రోజు సాయంత్రం ఫిర్యాది, ఫిర్యాది కొడుకు ఇంటికి రాగా తలుపులు వేసి ఉండడం గమనించి తలుపులు పగలగొట్టి లోపలికెళ్ళి చూడగా పురుగుల మందు తాగి చనిపోయి ఉన్నాడు. ఫిర్యాది భర్త అయిన లంబ రాములు మతిస్థిమితం సరిగా లేక ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి చనిపోయినాడని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కి లంబ లక్ష్మి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్ల, : మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్ సమీపంలోని శ్రీ వెంకటాద్రి ఫంక్షన్ హాల్ వద్ద రాత్రి రోడ్డు దాటుతున్న మిడ్జిల్ మండలం బైరంపల్లి గ్రామానికి చెందిన జి. శీను (40) అనే వ్యక్తిని బైక్ ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వెంకటాపురంలో 24 గంటల శివ నామస్మరణ



గద్వాల, : జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం వెంకటాపురం గ్రామంలోని శివాంజనేయ స్వామి దేవస్థానంలో భజన కళాకారుడు లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో 24 గంటల పాటు పంచాక్షరి నామస్మరణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం రేపు తెల్లవారుజామున 6 గంటలకు మహామంగళహారతితో ముగియనుంది. ఈ సందర్భంగా, పరమ శివుడి పంచాక్షరి మంత్రాన్ని దాదాపు 21,500 సార్లు జపించి, భక్తజనం తరించనున్నారు.

## తప్పిపోయిన బాలికను పోలీసుల సమక్షంలో

# తల్లిదండ్రులకు అప్పగింత

మహబూబ్‌నగర్, : నర్వ మండల పరిధిలో నర్వ నుండి పాతర్చేడ్ గ్రామానికి వెళ్లే రహదారిలో పెట్రోల్ బంకు దగ్గర ఏడుస్తున్న గుర్తు తెలియని బాలికను పోలీసులు గుర్తించారు. బాలికను పోలీస్ స్టేషన్‌కు తరలించి, రెండు గంటల్లో ఆమె వివరాలు తెలుసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. 3 సంవత్సరాల వయసు గల ఆ బాలికను నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలో తండ్రి కోల కురుమూర్తి, తల్లి అనితకు ఎస్సై పబ్బతి రమేష్ పోలీసుల సమక్షంలో అప్పగించారు.

## బ్యాంకులను జాతీయం చేసిన ఘనత

# ఇందిరా గాంధీకే దక్కింది

వనపర్తి, : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో ఉన్నఇందిరా గాంధీ విగ్రహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కిందన్నారు. ఎంతోమంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఇందిరాగాంధీ.. అందరికీ స్ఫూర్తి దాయకమని కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుగా తవ్వేద్దాం.. ఎవరూ అడగరు అమ్మేద్దాం

దేవరకద్ర, : ఎర్రమట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కొండలను తవ్వి ఇష్టారాజ్యంగా తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే వారు లేరు. గుట్టలను కరిగిస్తూ ప్రకృతి సౌందర్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ వ్యవహారం వెనక అధికార పార్టీ నాయకుల అండదండలున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదంతా నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలో జరుగుతోంది.

## అక్రమ గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్

నాగార్జునసాగర్, : నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలో, ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను హాలియా పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుల నుంచి 1200 గ్రాముల గంజాయి, ఒక బైకు, నాలుగు సెల్ ఫోన్లు, 2000 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండ్ కు తరలించారు.

## విద్యార్థుల సమస్యలపై వీసీ కి ఫిర్యాదు

నల్లగొండ, : నల్లగొండ జిల్లాలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, లైబ్రరీలో పుస్తకాల కొరత, క్రీడా కిట్స్ లేకపోవడం వంటి పలు సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో యూనివర్సిటీ వీసీ ఆల్తాఫ్ హుస్సేన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు వీసీని కోరారు.

## విద్యార్థులు మారకద్రవ్యాలను

# జీవితంలోనికి రానీయకూడదు



మిర్యాలగూడ, : నల్లగొండ జిల్లా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మారకద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలోకి మారకద్రవ్యాలను తీసుకురాకూడదని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ అధ్యక్షత వహించి, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

# ఈనెల 28 న చలో సూర్యాపేట

**కల్లు గీత కార్మికుల రణభేరి ని జయప్రదం చేయండి**
**ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదలి రావాలి**
**జిల్లా కేంద్రం లో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ**
**జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా సీనియర్ నాయకులు కక్కెర్ల అశోక్ గౌడ్**



ములుగు(ప్రశ్న న్యూస్) కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో జరుగు కల్లుగీత పోరు కేక రణభేరి బహిరంగ సభను ములుగు జిల్లాలోని అన్ని సొసైటీల నుండి ఇంటికి గౌడ్ ఊరికో వాహనంతో కదలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు కక్కర్ల అశోక్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయ ఆవరణలో కల్లుగీత పోరు కేక చలో సూర్యాపేట బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం గడ్డం శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి నర్స య్య గౌడ్ కక్కర్ల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంక్షేమానికి 5000 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని తాటి చెట్ల నుండి పడిన బాధితుల పెండింగ్ లో ఉన్న 13 కోట్ల రూపాయలు తక్షణమే బాధిత కుటుంబాలకు ఇవ్వాలని అలాగే కార్పొరేషన్ చెక్కులు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛను 4000 రూపాయలు ఇవ్వాలని ప్రతి కల్లుగీత కార్మికునికి సేఫ్టీ మొక్కులు అందించాలని ఏజెన్సీ ఏరియాలో గత 25 సంవత్సరాలుగా రద్దు కాబడిన సొసైటీలను తక్షణమే పునరుద్ధరణ చేసి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని 560 జీవో ప్రకారం తాటి ఈత చెట్ల పెంపకానికి పది ఎకరాల భూమి కొనివ్వాలని ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కల్లుగీత కమిటీ హాల్ నిర్మాణం చేయాలని జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు జరుగు సూర్యాపేట రణభేరి బహిరంగ సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున గీతా కార్మికు కదిరి రావాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్ రంగు సత్యనారాయణ గౌడ్ , తాడ్వాయి మండల అధ్యక్ష కార్యదర్శులు గండు సదయ్య గౌడ్ తిర్రి సంపత్ గౌడ్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ ఎనగంటి బాలయ్య గౌడ్ తదితరులు 10 మంది గీత కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి నూతన పంచలోహ విగ్రహానికి సంప్రోక్షణ పూజ

**పాల్గొన్న మన్నేటి దంపతులు**





నెల్లూరు(ప్రశ్న న్యూస్) గంగిరెడ్డిపల్లి గ్రామంలో మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలుగుదేశ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి అయ్యప్ప సేవ సమాజానికి నూతన పంచలోహ విగ్రహానికి సంప్రోక్షణ గణపతి పూజ పుణ్య అవాచక కంకణ దారుణం అభిషేకం కళాస్థాపన హెూమం పూర్ణాహుతి సంప్రోక్షణ నివేదన నిరంజన కార్యక్రమాలు వేద పండితులు అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్పలు అందరూ కలిసి అయ్యప్ప శరణాలతో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున వచ్చి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాలు పంచామృతాలు భక్తులకు అందించడం జరిగింది. వేద పండితులు మన్నేటి దంపతులను ఆశీర్వదిస్తూ అష్టైశ్వర్యాలు ఆయువు ఆరోగ్యాలతో నూరేళ్లు సంతోషంగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అనంతరం శ్రీ హరి హర సుతుడు శ్రీ అయ్యప్ప స్వామిని పల్లకిలో మంగళ వాయిద్యాల అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో బాణాసంచ తో కోలాట భజనలతో ఊరేగింపుగా ఉదయగిరిలోని శివాలయమునకు మన్నేటి శ్రీలక్ష్మి వెంకటరెడ్డి దంపతులు ఉదయగిరి శివాలయం చేరుకుని అనంతరం అయ్యప్ప సమాజానికి నూతన పంచలోహ విగ్రహన్న అందించడం జరిగింది.

## 41మంది కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం

**కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**
**వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న**



కావలి (ప్రశ్న న్యూస్) నెల్లూరు జిల్లా,కావలినియోజకవర్గం లోని 758 మంది కి ఇప్పటి వరకు రూ. 6,58,26,582 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు రూ. 27,28,936 చెక్కులు అందజేశారు.రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు. మొత్తం 1078 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 758 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి కావలి నియోజకవర్గం ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో జిల్లాలోనే ప్రథమ స్థానం లో ఉందన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సత్యం పరామర్శ - ప్రగాఢ సంతాపం





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలో చోటుచేసుకున్న మృతి ఘటనల నేపథ్యంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు .మండల కేంద్రానికి చెందిన ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ఇంటర్ విద్యార్థి పిట్టల ఆదిత్య, ఫోటో గ్రాఫర్ మాతృమూర్తి కళ్యాణం లక్ష్మీ మృతి చెందారు. అలాగే బూరుగుపల్లి గ్రామానికి చెందిన సూదుల శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే స్వయంగా కలిసి ఓదార్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే సత్యం, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. అవసరమైన స్థాయిలో ప్రభుత్వ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు.ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా సెస్ సంస్థ

# రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా అందజేత

- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- సెస్ వినియోగదారులకు సురక్షితమైన,నాణ్యమైన విద్యుత్ ను అందించడమే "సెస్" లక్ష్యం
- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల పర్యటనలో భాగంగా చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం బుధవారం నీలోజిపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించారు. గత మే నెలలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎర్ర శోభ (48) కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, ఆమె భర్త రాజిరెడ్డికి సెస్ విద్యుత్ సంస్థ తరఫున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లాధ్యక్షులు కూస రవీందర్, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్,తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**- ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ**

"విద్యుత్ ప్రమేయంతో అమాయకుల ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం ప్రతి ప్రభుత్వ వ్యవస్థ బాధ్యత. మృతురాలు శోభ కుటుంబానికి ప్రభుత్వం, సెస్ సంస్థ పక్షాన ఆర్థికసాయం అందించడం జరిగింది.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాం" అని ఎమ్మెల్యే తెలిపారు.

**- సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ మాట్లాడుతూ**

"బోయినిపల్లి మండలంలో విద్యుత్ వినియోగదారులకు ఎల్లప్పుడూ అండగా నిలవడమే సెస్ విద్యుత్ సంస్థ లక్ష్యం. ప్రజలకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సేవలు అందించేందుకు మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సహకారం, మార్గదర్శకత ఎంతో కీలకం. ఆయన ప్రతిసారి ప్రజల సమస్యల పరిష్కారం దిశగా మాకు పూర్తి స్థాయి సహకారం అందిస్తున్నారు.సెస్ వినియోగదారుల భద్రత, సేవల నాణ్యతపై మరింత దృష్టి సారించి, ప్రతి



కుటుంబానికి సురక్షితమైన విద్యుత్ సేవలను అందించే బాధ్యతను మేము నిబద్ధతగా కొనసాగిస్తాం" అని సుధాకర్ తెలిపారు.

## వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

- మొదటి మూడు రోజులకు ఆన్ లైన్ లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు జారీ
- చివరి ఏడు రోజులు వైకుంఠం-2 ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు
- అన్నమయ్య భవన్‌లో జరిగిన టిటిడి బోర్డు మీటింగ్
- పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే, బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




తిరుమల (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధన్యతనిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శన విధి విధానలపై మంగళవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ చైర్మన్ బి. ఆర్ నాయుడు అధ్యక్షతన, ఈఓ అనిల్ సింగాల్ తో కలిసి ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.

డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు 10 రోజులకు గాను 182 గంటల దర్శన సమయంలో దాదాపు 164 గంటల దర్శనం సామాన్య భక్తులకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మొదటి మూడు రోజులు శ్రీవాణి దర్శనాలను, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు చేస్తున్నామన్నారు. ఈ పది రోజుల పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేస్తున్నామని పేర్కొన్నారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సిఫార్సు లేఖలు స్వీకరించబడవని, మొదటి మూడు రోజులకు అన్ని టోకెన్లు కేవలం ఆన్ లైన్ ఈ-డిప్ ద్వారానే కేటాయింపు జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్లలో పారదర్శకత పాటించేందుకు మొదటి మూడు రోజులకుగాను భక్తులు టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా ఈ-డిప్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని, తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిజిస్ట్రేషన్ కు అవకాశం ఉందన్నారు. నవంబర్ 27 నుండి 1వ తేది వరకు భక్తులు టోకెన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వెల్లడించారు. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకు 5 వేల టోకెన్ల చొప్పున స్థానికులు ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిలో బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదించేందుకు బోర్డు నిర్ణయించింది. ఈ కేసులో ఎంతటి వారున్నా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని తీర్మానం చేశారు. ఈనెల 27వ తేదిన అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి భూమిపూజలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని పేర్కొన్నారు.

## అనుమతిలేని అక్రమ లేఔట్లే ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి



సీతారామపురం(ప్రశ్న న్యూస్) సీతారామపురంలో రోజురోజుకు రియల్ వ్యాపారం పుంజుకుంటూ ఉండటంతో భూమికి డిమాండ్ ఏర్పడింది. అయితే రియల్ వ్యాపారులు మాత్రం ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ లేఔట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ సొంత లాభం చూసుకుంటున్నారు. వ్యవసాయ భూమిని ఇంటి స్థలాలుగా మార్చి విక్రయించాలంటే భూమి మార్పు దగ్గర నుంచి రెవెన్యూ అధికారుల అనుమతి, అనంతరం పంచాయతీ అధికారుల అనుమతి లేఅవుట్లో ఎన్ని ప్లాట్లు వేయాలి రోడ్లు ఎంత విస్తీర్ణంలో ఉండాలి డ్రైనేజీకి ఎంత స్థలం వదిలి పెట్టాలి ఎన్ని అంతస్తులు కట్టాలి ఒక ప్లాట్ కు మరో ప్లాటుకు మధ్య దూరం ఎంత ఉండాలి కారు పార్కింగ్, ప్రజా అవసరాలకు స్థల వినియోగం ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఫైర్ ఇంజన్ కావచ్చు అంబులెన్స్ కావచ్చు ఆటంకం లేకుండా తిరిగేందుకు కావలసిన స్థలం ఇవన్నీ పరిగణలోకి తీసుకోబడతాయి. కానీ ఏమీ లేకుండా వ్యవసాయ భూములను అంకణాల లెక్కలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటూ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తమ గుప్పెట్లో పట్టుకుని అక్కడ ఉన్న అధికారులను ప్రలోభ పెట్టి అనధికారిక లేఔట్లు వేసి కోట్లు సంపాదిస్తున్నారు. 167 బిజీ,167బి,544జీ జాతీయ రహదారి ఏర్పాటు అయినప్పటి నుంచి సీతారామపురం మండలంలో రియల్ మాఫియా మరి ఎక్కువైందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ అనధికారిక లేఅవుట్ల ద్వారా ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపోతుంది అనటం అతిశయోక్తి కాదని కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రావలసిన ఆదాయం వ్యాపారుల జేబులోకి వెళ్ళిపోతుందని ఈ అక్రమ లేఔట్ ల వెనక ప్రభుత్వ అధికారుల హస్తం కూడా ఉందని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. జిల్లా కేంద్రానికి 150 కిలోమీటర్ల దూరం ఉండటం వల్ల ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఇక్కడ జరిగే విషయాలు బయటకు తెలియకపోవటం రియల్ వ్యాపారులకు కలిసొస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికార యంత్రాంగం తరలివచ్చి సీతారామపురంలోని అన్ని లేఔట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల ఆదాయం చేకూరుతుందని స్థానికులు అంటున్నారు.


సర్వే నంబర్లు కూడా మార్చి రిజిస్ట్రేషన్ కానీ భూములకు రిజిస్ట్రేషన్ అయ్యే భూముల సర్వే నంబర్లు తగిలించి లేఔట్లు వేసి విక్రయిస్తున్నారని అత్యవసరంగా నుడా అధికార యంత్రాంగం సీతారామపురం పై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, అలాగే గ్రామీణ ప్రాంతం కాబట్టి ఫీజులకు కొంత మినహాయింపు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



# ఇలాంటి క్యారెక్టర్స్ దొరకడం అరుదు

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.సాయిలు కంపాటి దర్శకత్వంలో రాబోతుండగా.. నవంబర్ 21న 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. తాజాగా, జరిగిన ఇంటర్వ్యూలో హీరో, అఖిల్ రాజ్, హీరోయిన్ తేజస్విని సినిమా హైలైట్స్ తెలిపారు. 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంలో నేను చేసిన రాజు పాత్ర ప్రతి అబ్బాయికి కనెక్ట్ అవుతుంది. ప్రతి ప్రేమలో బాధ, కోపం, సంతోషం ఉంటాయి. ప్రేమకు ఎదురయ్యే ప్రతి పరిస్థితిలో ధైర్యంగా నిలబడతాడు రాజు. నిజమైన ప్రేమలో ఉన్న ప్రేమికులు ఒకరి కోసం మరొకరు ఎంత బలంగా నిలబడతారు అనేది ఈ మూవీ కథ" అని అన్నారు. అనంతరం హీరోయిన్ తేజస్వినీ మాట్లాడుతూ.. డైరెక్టర్ యదు వంశీ ద్వారా 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రం గురించి తెలిసింది. ఇందులో రాంబాయి క్యారెక్టర్‌కు నేను సరిపోతానని సెలెక్ట్ చేశారు. రాంబాయి పాత్రలో అనేక లేయర్స్ ఉన్నాయి. తను ప్రేమికుడు రాజు దగ్గర క్యూట్‌గా హ్యాపీగా ఉంటుంది. హీరోయిన్స్‌కు ఇలాంటి క్యారెక్టర్స్ దొరకడం అరుదు అనే చెప్పాలి. క్లైమాక్స్ పార్ట్ షూట్ చేస్తున్నప్పుడు పర్సనల్‌గా చాలా ఎమోషనల్ అయ్యాను. ఈ మూవీ చివరి 30 నిమిషాలు హార్డ్ హిట్టింగ్‌గా ఉంటుంది. నటించిన తర్వాత ఆ సీన్ నుంచి బయటకు రావడం కష్టంగా ఉంది. ఈ నెల 21న మా మూవీ చూసి థియేటర్స్ నుంచి బయటకు వచ్చిన ఆడియెన్స్ కూడా మేము ఇలా ఎందుకు చెబుతున్నామో అర్థం చేసుకుంటారు. రియలిస్టిక్ ఇన్సిడెంట్ ఆధారంగా రూపొందించినా కొంత సినిమాటిక్ లిబర్టీ కూడా మూవీలో ఉంటుంది" అని చెప్పుకొచ్చింది.

# అభిమాని జీవితమే 'ఆంధ్ర కింగ్'




గత కొన్నేళ్లుగా ఎనర్జిటిక్ రామ్ సినిమా మీద ఎక్కువ పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్న సినిమా ఆంధ్రకింగ్ తాలూకానే . మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ మహేష్ బాబు దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ నవంబర్ 27 విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్ దీని కోసం పెద్ద బడ్జెట్ పెట్టింది. ఇవాళ కర్నూలులో ట్రైలర్ లాంచ్ తో పాటు గ్రాండ్ డ్రోన్ షో నిర్వహించారు. వేలాది అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగిన ఈ వేడుకలో రెండున్నర నిమిషాల వీడియో ద్వారా కథేంటో చెప్పేశారు. ప్రీమియర్ల కోసం హీరో హీరోయిన్ ప్రత్యేకంగా యుఎస్ వెళ్ళబోతున్నారంటేనే కంటెంట్ మీద నమ్మకం ఏ స్థాయిదో అర్థం చేసుకోవచ్చు. సగటు మధ్యతరగతి మాములు యువకుడు సాగర్ (రామ్). అతనికి స్టార్ హీరో సూర్య (ఉపేంద్ర) అంటే పిచ్చి. మొదటి రోజు మొదటి ఆట చూడటమే కాదు రిలీజ్ ని ఒక పండగలా జరుపుకోవడం అతనికున్న అలవాటు. ఇష్టపడిన అమ్మాయి మహాలక్ష్మి (భాగ్యశ్రీ బోర్సే)ని ప్రాణంగా ప్రేమిస్తాడు. అయితే ఒక సందర్భంలో సాగర్ ని థియేటర్ యజమాని ఘోరంగా అవమానిస్తాడు. దీంతో సాగర్ బీచ్ ఒడ్డున స్వంతంగా టెంట్ హాలు కట్టుకుంటాడు. ఇతని తాపత్రయం తెలుసుకున్న సూర్య ఎలాగైనా సాగర్ ని కలుసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈలోగా అనూహ్య సంఘటనలు చోటు చేసుకుంటాయి. దర్శకుడు మహేష్ బాబు ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని కాన్సెప్ట్ తీసుకున్నాడు. ఫ్యాన్, అభిమాని మధ్య ఎమోషన్ తీసుకుని ఇలాంటి స్టోరీ అల్లడం ఖచ్చితంగా కొత్త ప్రయత్నమే. దానికి తగ్గట్టు విజువల్స్ ప్రామిసింగ్ గా ఉన్నాయి. లీడ్ పెయిర్ కెమిస్ట్రీ, వివేక్ మెర్విన్ సంగీతం వగైరాలు మంచి ఫీల్ తీసుకొచ్చాయి.

# ఇంత సైలెంట్ అయితే ఎలా రాజ్?



ఉయ్యాలా జంపాలతో మొదలుపెట్టి కుమారి 21 ఎఫ్ తో సూపర్ హిట్ అందుకున్న యూత్ హీరో రాజ్ తరుణ్ కు తర్వాత తిరుగులేదని ఫ్యాన్స్ అనుకున్నారు కానీ వరస ఫ్లాపులతో కుర్రాడు మార్కెట్ ని రిస్క్ లో పెట్టేసుకున్నాడు. గత రెండేళ్లలో అతని సినిమాలు ఎన్ని రిలీజయ్యాయో ఠక్కున చెప్పడం కష్టం. కౌంట్ పెద్దదే కానీ ఏదీ కనీస ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. ఈ మధ్యే ఆహాలో చిరంజీవ అనే టైటిల్ తో ఓటిటి మూవీ చేశాడు. వ్యూస్ వచ్చినట్టున్నాయి కానీ సోషల్ మీడియాలో టాక్ అవ్వలేదు. నెటిజెన్ల దృష్టిలో పెద్దగా పడలేదు. రివ్యూలు కూడా సోసోగా రావడంతో అంత మంచి టైటిలున్నా నిలబడలేదు. వీటి సంగతలా ఉంచితే రాజ్ తరుణ్ కొత్త సినిమా పాంచ్ మినార్ నవంబర్ 21 వస్తోంది. ఆ రోజు చాలా కాంపిటీషన్ ఉంది. అల్లరి నరేష్ 12 ఏ రైల్వేకాలనీ, ప్రియదర్శి ప్రేమంటేతో పాటు రాజు వెడ్స్ రాంబాయి, మఫ్టీ పోలీస్ లాంటి కంటెంట్లను నమ్ముకున్న అరడజను చిత్రాలు రేసులో ఉన్నాయి. వీటిలో మొదటి మూడు పెద్ద ఎత్తున ప్రమోషన్లు చేసుకున్నాయి. ప్రేమంటేకి నాగచైతన్యని గెస్టుగా తీసుకొచ్చి ఆడియన్స్ దృష్టిలో పడేలా చేశారు. రాంబాయి కోసం రేపు కిరణ్ అబ్బవరం వస్తున్నాడు. రైల్వేకాలని ప్రీ రిలీజ్ ఈవెంట్ చేసి హరీష్ శంకర్ లాంటోళ్లను గెస్టుగా తేవడం ద్వారా అటెన్షన్ పెంచుకున్నారు. పాంచ్ మినార్ కు కూడా చేశారు కానీ ఆడియన్స్ దృష్టిలో పూర్తిగా పడలేదు. కంటెంట్ మీద నమ్మకంతో రేపే పలు కేంద్రాల్లో ప్రీమియర్లు వేస్తున్నారు. సక్సెస్ కోసం తపించిపోతున్న రాజ్ తరుణ్ ఈసారి గ్యారెంటీ హిట్టు అంటున్నాడు. రామ్ కడుముల దర్శకత్వం వహించిన పాంచ్ మినార్ కు శేఖర్ చంద్ర సంగీతం సమకూర్చారు. అయినా ఏదో ఒక హడావిడితో వైరలయ్యేలా పబ్లిసిటీ చేస్తే తప్ప చిన్న సినిమాల వైపు జనం చూడటం లేదు. అలాంటిది పాంచ్ మినార్ రెగ్యులర్ ఫార్మాట్ లోకి వెళ్లడం సరిపోదు. ఇంకేదైనా క్రియేటివ్ గా చేయాలి. చూడాలి ఈసారైనా రాజ్ తరుణ్ ని విజయలక్ష్మి వరిస్తుందో లేదో.



# చికిరి చికిరి తెచ్చిపెట్టిన సమస్య

పెద్ది నుంచి చికిరి చికిరి సాంగ్ వచ్చి పది రోజులు దాటిపోయింది. అయినా దాని తాలూకు వైబ్స్ ఇంకా సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా రీల్స్ బ్యాచ్ దీని మీద ఎన్ని లక్షల వీడియోలు చేసిందో లెక్క చెప్పడం కష్టం. అంతగా చొచ్చుకుపోయిన వైనం ఇన్స్ టా చూస్తే గమనించవచ్చు. ఏఆర్ రెహమాన్ నుంచి ఇంత పెద్ద చార్ట్ బస్టర్ ఆయన వీరాభిమానులు సైతం ఊహించలేదు. ముఖ్యంగా హిందీ వెర్షన్ తెచ్చుకున్న రీచ్ చూసి నిర్మాణ సంస్థ, దర్శకుడు బుచ్చిబాబు ఆశ్చర్యపోతున్నారు. ఇదే ఊపు మిగిలిన పాటలు, ట్రైలర్ కనక తీసుకురాగలిగితే ఉత్తరాది మార్కెట్ లో భారీ డిమాండ్ ఏర్పడుతుంది.అయితే చికిరి చిక్కిరి తెచ్చి పెట్టిన ప్రధాన సమస్య ఒకటుంది. దీని తర్వాత కొత్త సినిమాల లిరికల్ వీడియోలు ఏవి రిలీజైనా చికిరి స్థాయిలో ఉన్నాయని అనిపించుకోవడానికి తంటాలు పడుతున్నాయి. ఆంధ్రకింగ్ తాలూకాలోని ఫ్యాన్ సాంగ్, అఖండ 2 నుంచి వచ్చిన రెండు పాటలు వేటికవే బాగానే ఉన్నా రీచ్ పరంగా నెమ్మదిగా ఉన్న వైనం స్పష్టం. ఒకవేళ పెద్ది పాట కనక మేజిక్ చేయకపోయి ఉంటే మిగిలిన వాటి రీచ్ ఎక్కువగా ఉండేదన్న మాట వాస్తవం. ఈ మధ్య ఒక సాంగ్ రేంజుని కొలవాలంటే యూట్యూబ్ వ్యూస్ తో పాటు రీల్స్ సంఖ్య కొలమానంగా మారిపోయింది. ఇక్కడ చికిరి చికిరి డామినేషన్ కనిపిస్తోంది. ఇంకా దీని వేడి చల్లారకుండా రెండో పాట విడుదల చేసేందుకు టీమ్ రెడీ అవుతోందని సమాచారం. అయితే మన శంకరవరప్రసాద్ గారు కంటెంట్ తో క్లాష్ కాకుండా జాగ్రత్తలు తీసుకోబోతున్నారు. డిసెంబర్ చివరి వారంలో పెద్ది సెకండ్ సాంగ్ లాంచ్ గురించి ఆలోచిస్తున్నారు కానీ అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం ఉంటుంది.

# ఈ సినిమాపై ఇంత ప్రేమ చూపిస్తారని ఊహించలేదు..



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన మూవీ 'సంతాన ప్రాప్తిరస్తు'. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని సెంటర్స్ నుంచి సూపర్ హిట్ టాక్‌తో ప్రదర్శితమవుతోంది. మధుర ఎంటర్‌టైన్‌మెంట్స్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా బాక్సాఫీస్ సక్సెస్ అందుకున్న నేపథ్యంలో ఈ మూవీ టీమ్ హైదరాబాద్ లో సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ చాందినీ చౌదరి మాట్లాడుతూ – మా 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమాను మీరంతా ఇష్టపడతారని అనుకున్నాము గానీ ఇంత ప్రేమ చూపిస్తారని ఊహించలేదు. నేను చేసిన కల్యాణి పాత్రకు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. మూవీ ప్రమోషన్స్‌లో టూర్స్‌కు వెళ్లినప్పుడు ఆడియెన్స్ కల్యాణి క్యారెక్టర్ తమకు బాగా నచ్చిందని చెబుతున్నారు. ఇలాంటి గుడ్ క్యారెక్టర్ డిజైన్ చేసి ఆ పాత్రను అందరికీ నచ్చేలా తీర్చిదిద్దిన ఘనత మా డైరెక్టర్ సంజీవ్ గారిదే. హీరో విక్రాంత్ సినిమా కోసం బాగా కష్టపడ్డాడు. అతనికి మరిన్ని సక్సెస్ ఫుల్ మూవీస్ దక్కాలని కోరుకుంటున్నా" అన్నారు. ఇక హీరో విక్రాంత్ మాట్లాడుతూ – మూవీ కోసం పడిన కష్టాన్ని మర్చిపోయే విజయాన్ని ప్రేక్షకులు అందించారు. ఈ సినిమాతో నాకు ఒక ఫ్యామిలీని మీట్ అయినట్లు ఉంది. చాందినీ లేకుంటే ఇంత బాగా వచ్చేది కాదు. తను నాకు ఒక స్నేహితురాలిగా మారిపోయింది. ప్రేక్షకులు పైరసీని ఎంకరేజ్ చేయకుండా థియేటర్స్ కు వెళ్లి సినిమా చూడాలని కోరుతున్నా. మీరు థియేటర్స్ కు వెళ్తేనే మా లాంటి కొత్త హీరోస్ కు లైఫ్ ఉంటుంది. మా మూవీకి మీరు ఇస్తున్న కలెక్షన్స్‌తో హ్యాపీగా ఉన్నాం" అని చెప్పారు.

# కొత్త తరహా కంటెంట్‌తో వస్తున్నాం



జ్యోతి పూర్వజ్, పూర్వజ్, మనీష్ గిలాడ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'కిల్లర్'. చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వజ్, పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. పూర్వజ్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తాజాగా, మూవీ మేకర్స్ ప్రమోషనల్ కంటెంట్ పెంచుకునేందుకు ఈ చిత్రం నుంచి 'ఫైర్ అండ్ ఐస్ సాంగ్' ను లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మాట్లాడుతూ.. నేను డాక్టర్ కావాలనుకు న్నాను. కానీ ఆ డ్రీమ్ పక్కనపెట్టి ఐటీ కంపెనీలో వర్క్ చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత సీరియల్స్ చేసి పాపులర్ అయ్యాను. ఇప్పుడు హీరోయిన్‌గా మీ ముందుకు వస్తున్నాను. ఇవన్నీ నేను లైఫ్‌లో ప్లాన్ చేయలేదు. అలా జరుగుతూ వస్తున్నాయి. యాక్టర్ అయ్యాక మంచి స్టంట్స్‌తో, యాక్షన్ మూవీ ఒకటి చేయాలని ఉండేది. ఆ విషయం పూర్వజ్‌కు చెప్పాను. ఒకవైపు మాస్టర్ పీస్ సినిమా జరుగుతుండగానే ఈ 'కిల్లర్' స్క్రిప్ట్ రెడీ చేశాడు. అది చదివాక మనం ఇంత భారీ స్కేల్‌లో సినిమా ఎలా చేయగలం అని అన్నాను. కానీ తనకున్న పరిచయాలతో, స్నేహితులతో చూస్తుండగానే రూపొందించాడు. ఇందులో పూర్వజ్ చెప్పినట్లూ చేస్తూ వెళ్లా. ఒక కొత్త తరహా కంటెంట్‌తో మీ ముందుకు వస్తున్నాం. మమ్మల్ని ఎప్పటిలాగే సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా" అని చెప్పుకొచ్చింది.

# నితిన్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్



టాలీవుడ్ లో వచ్చిన బ్యూటిఫుల్ లవ్ స్టోరీస్‌లో ఇష్క్ కూడా ఒకటి. నితిన్ హీరోగా వచ్చిన ఈ సినిమా ప్రేక్షకుల మనసు దోచేసింది. ఈ చిత్రానికి బ్యూటిఫుల్ రెస్పాన్స్ వచ్చింది.ఈ సినిమాలోని పాటలు కూడా చార్ట్ బస్టర్ అయ్యాయి. ఒకటి రెండు పాటలు కాకుండా అన్ని పాటలకు శ్రోతలు ఫిదా అయ్యారు. ఈ సినిమాతోనే నితిన్‌కు చాలా కాలం తరవాత హిట్ పడగా, ఇదే సినిమాతో దర్శకుడు విక్రమ్ కే కుమార్ డైరెక్టర్ గా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. సింపుల్ అండ్ క్యూట్ గా వచ్చిన ఈ లవ్ స్టోరీలో నిత్యా మీనన్ మరో హైలెట్ గా నిలిచింది. ఈ చిత్రం తరవాత వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన మరో సినిమా గుండెజారి గల్లంతయ్యిందే సైతం సూపర్ హిట్ గా నిలిచింది. ఇక ఇప్పుడు ఈ సినిమాకు పార్ట్ 2 రాబోతుంది. అఫీషియల్ గా ఈ సినిమాను చిత్రయూనిట్ లాక్ చేసినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా త్వరలోనే సినిమా షూటింగ్ కూడా ప్రారంభం కాబోతుంది. ఈ సినిమాలో హీరోగా నితిన్ నటిస్తుండగా దర్శకుడిగా విక్రమ్ కే కుమార్, సంగీత దర్శకుడిగా అనూఫ్ రూబెన్స్ చేయబోతున్నారు. అయితే హీరోయిన్ గా నిత్యానే ఉంటుందా మరెవరినైనా తీసుకుంటారా అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# డిప్యూటీ మేయర్ బస్తీ బాట పాదయాత్ర

**రోడ్ల సమస్యలపై లోతైన సమీక్ష**

**- వెంటనే మరమ్మతులకు ఆదేశాలు**

**ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) గ్రేటర్ నగరంలోని తార్నాక డివిజన్ పరిసరాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించేందుకు బస్తీ బాట పాదయాత్రను గ్రేటర్



హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బుధవారం చేపట్టారు. ఆమెతో కలిసి టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ మార్గదర్శకత్వంలో జిహెచ్ఎంసి రహదారుల స్థితి, డ్రైనేజీ లైన్లు, గుంతలు, నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే స్థానాలను పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలు, తక్షణ చర్యలు అవసరమైన పాయింట్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు ఇకపై వాయిదా పడకుండా తక్షణమే పరిష్కారం చూపిస్తాం ఉన్నారు. అధికారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అదనంగా, డ్రైనేజీలో సిల్ట్ తొలగింపు, స్ట్రీట్ లైట్ల లోపాలు, మురుగు నీటి సమస్యలు, ఫుట్‌పాత్ దెబ్బతినడం వంటి అంశాలను కూడా అధికారులు నమోదు చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ మేయర్ సూచించారు. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని, తమ ప్రాంత సమస్యలను వివరించారు. ప్రజలు ఇచ్చిన సూచనలను భవిష్యత్‌లో అభివృద్ధి ప్రణాళికలో భాగం చేస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు

**దూసుకెళ్తున్న ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం**

**జగిత్యాల ధన్వంతరి జయంతి ఉత్సవాలలో వైద్యులకు, వైద్యాభిమానులకు ఘన సన్మానాలు**

**భవిష్యత్ కార్యాచరణ ప్రకటన త్వరలో అడవిలో అతి గొప్ప రాష్ట్రస్థాయి కార్యక్రమం**

**ప్రకటించిన వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణ స్వామి**





జగిత్యాల(ప్రశ్న న్యూస్) ఆయుర్వేద జీవన విజ్ఞాన పరంపరను శరవేగంగా ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో కృషి చేస్తున్న ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం నేతృత్వంలో జగిత్యాలలోని శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో జరిగిన ధన్వంతరి జయంతి ఉత్సవాలలో కనులపండువగా జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆయుర్వేద వైద్యులకు, వైద్యాభిమానులకు ఘనమైన సన్మానాలు లభించాయి. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, రచయిత అయిన సింహాచలం లక్ష్మణ స్వామి ఈ సందర్భంగా పలు కీలకమైన భవిష్యత్ కార్యాచరణలను ప్రకటించి, ఆయుర్వేద ఔన్నత్యాన్ని చాటారు. అందులో ప్రధాన అంశాలు ధన్వంతరి ఆలయ నిర్మాణ కృషి ప్రశంస, ధన్వంతరి ఆలయాన్ని నిర్మించి, తన చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకున్న వ్యవస్థాపకులు వడ్లగడ్డ రాజన్న అహర్నిశల కృషిని, లక్ష్మణ స్వామి ప్రత్యేకంగా ప్రశంసించి, అభినందించారు. ఆలయ శంకుస్థాపన సమయంలో పండిత ఏల్చూరి, లక్ష్మణ స్వామి పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

### ఘన సన్మాన వేడుక..

ఆయుర్వేద వైద్యాన్ని గుండెలకు హత్తుకొని, నిస్వార్థంగా ప్రోత్సహించిన, సేవలు అందించిన ప్రముఖులను సన్మానించడం జరిగింది.
సన్మానం పొందిన వైద్యులు/వైద్య సహకారులు చిన్న మెట్‌పల్లికి చెందిన ప్రముఖ వైద్యులు తుమ్మనపల్లి చంద్రప్రకాష్ , బోరెడ్డి నరసింహారెడ్డి, (చిన్నమెట్ పల్లి) , కటకం శంకర్ , మార్గదర్శి యూత్ మాజీ అధ్యక్షులు (కోరుట్ల), ఎలగందుల రాజేంద్ర ప్రసాద్ (జగిత్యాల) , ఇతర వైద్య సేవకులు, అభిమానులు సన్మానం అందుకున్నారు.
ముందు ముందు అమృత నిర్గుండి కషాయాన్ని నిస్వార్థంగా వేలాది మందికి అందించిన సేవకులకు కూడా సన్మానాలు చేస్తామని లక్ష్మణ స్వామి వివరించారు.

### ఏకబిల్వం మొక్క నాటిన లక్ష్మణ స్వామి..

గతంలో ఇచ్చిన మాట ప్రకారం, లక్ష్మణ స్వామి తెచ్చిన పవిత్రమైన ఏకబిల్వం మొక్కను ఆలయ ప్రాంగణంలో ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నాటారు.



### భవిష్యత్ కార్యాచరణ ప్రకటనలు..

సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణ స్వామి ఆయుర్వేద వైద్యులకు మార్గదర్శనం ఇవ్వడానికి రాబోతున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా, అనేక కీలక అంశాలను వెల్లడించారు:
రాష్ట్రస్థాయి అటవీ కార్యక్రమం త్వరలోనే రాష్ట్రస్థాయిలో అడవిలో ఒక అతి పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు.
ఇది చరిత్రలో నిలిచిపోయే విధంగా, పరంపర వైద్యుల జీవితాల్లో ఒక వెలుగు నింపే గొప్ప కార్యక్రమం అవుతుందని చెప్పారు.
రాష్ట్రస్థాయి అధికారులు, ఆయుర్వేద వైద్యులు, ప్రకృతి ప్రేమికులు, అటవీశాఖ, జీవవైవిధ్య నిపుణులు, అన్ని సంఘాలు, గ్రూపుల సభ్యులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి హితమైన, విశ్వకల్యాణానికి దోహదపడే, అత్యంత స్ఫూర్తినిచ్చే ఈ కార్యక్రమం వివరాలు త్వరలోనే తెలియజేస్తామన్నారు.

### మొక్కల సంరక్షణ - ఆధ్యాత్మిక క్షేత్రాలకు పంపిణీ..

ప్రతి ఆలయానికి ఔషధ విలువలు గల మొక్కలను అందించడానికి ప్రణాళిక సిద్ధం చేశారు.
ముఖ్యంగా నక్షత్రవనం, పాదపవనం, రాశివనం వంటి సనాతన సాంప్రదాయంలో ఉన్న అత్యంత ప్రాముఖ్యమైన మొక్కలను గుర్తించి, వెలికి తీసి, వాటిని వివిధ ఆధ్యాత్మిక క్షేత్రాలలో, ఆశ్రమాలలో నాటడానికి కృషి చేస్తున్నామన్నారు.

### వైద్యుల గుర్తింపు, ఆత్మగౌరవం కోసం పోరాటం..

సంఘంలో చేరిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రతి సందర్భంలోనూ వారి వివరాలను అందజేసి, గుర్తింపు దిశగా పోరాటం చేస్తామన్నారు.
వైద్యులలో నైపుణ్యం పెంపొందించడం, వారి ఆత్మగౌరవాన్ని పెంచి, సగౌరవంగా వృత్తిని కొనసాగించే విధంగా అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చక్కటి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో వైద్యుల సమస్యలను ముందుకు తీసుకెళ్లడానికి అన్ని గ్రూపులు, సంఘాలు, వైద్యులతో చర్చించి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### వైద్యులకు సందేశం..

ప్రతి ఆయుర్వేద వైద్యుడు క్రమశిక్షణతో, ప్రకృతిపై గౌరవంగా మొక్కలు నాటాలని, ధన్వంతరి భగవానుడి ఆశీస్సులు తీసుకోవాలని సూచించారు. స్వార్థ రహితంగా, నిస్వార్థంగా ప్రతి రోగికి స్వస్థత చేకూర్చాలని, ఎలాంటి దుష్ప్రభావాలు లేని సహజ సిద్ధ ఔషధాలు అందించడం వల్ల ఆయుర్వేద పురోగతికి తోడ్పడతామన్నారు.

### పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు:
శ్రీ సింహాచలం లక్ష్మణ స్వామి (వ్యవస్థాపక అధ్యక్షులు)
శ్రీ పసుల ఆచార్య హరీష్ దైవజ్ఞ (ప్రధాన కార్యదర్శి)
శ్రీ ఎనగందుల రవితేజ (ఉపాధ్యక్షులు)
శ్రీ పడాల చంద్రశేఖర్ గౌడ్
శ్రీ చింత దేవీ దాస్ గారు
శ్రీ కంటె లక్పతి గారు
శ్రీ తుమ్మనపల్లి చంద్రప్రకాష్ గారు
శ్రీ బోరెడ్డి నరసింహారెడ్డి గారు
శ్రీ కటకం శంకర్ గారు
శ్రీ ఎలగందుల రాజేంద్ర ప్రసాద్ గారు (జగిత్యాల)
ఆయుర్వేద అభిమానులు మరియు ఇతర ప్రముఖులు.
చిరునవ్వుతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుదామని, ప్రతి వైద్య సోదరుడు కలిసి వస్తే విజయం తథ్యమని లక్ష్మణ స్వామి గారు ఈ సందర్భంగా గొప్ప సందేశాన్ని అందించారు.

# ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి

**- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఘన శ్రీకారం**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) మాజీ ప్రధానమంత్రి, దేశ చరిత్రలో అపూర్వ ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
తరువాత నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న అత్యంత క్లిష్ట సమయంలో దేశాన్ని ముందుండి నడిపించిన ధీర నాయకురాలు ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని చెప్పారు. బ్యాంకుల జాతీయీకరణ, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం తీసుకువచ్చి పేదల కోసం భూముల పంపిణీ చేయడం, పేదలకు గృహాల నిర్మాణం ఇవి అన్నీ ఇందిరమ్మ పాలనలోనే సాధ్యమైందని సీఎం విశ్లేషించారు. పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో దేశాన్ని కాపాడిన ధీశాలి ఇందిరమ్మ అని పేర్కొన్నారు. తర్వాత సీఎం రేవంత్ రెడ్డి పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను అందజేసి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యతనిస్తున్న ప్రజా ప్రభుత్వం

**- మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి చేప పిల్లలు పంపిణీ**
**- ప్రతి కుటుంబానికి అండగా ప్రజా ప్రభుత్వం**
**- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**
**- బోయినిపల్లి మండల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రజల్లో విశ్వాసం పెంచుతున్న ఎమ్మెల్యే సత్యం**
**- మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన**
**- అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలలో హాజరు**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం బలం చేకూరుస్తున్నారు. బుధవారం బోయినిపల్లి మండలంలో వరుసగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా మమేకమై సేవల పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని వివరించారు.

### - మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి దిశగా

బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేర్) వద్ద మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేప పిల్లల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, చేప పిల్లలను జలాశయంలో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మత్స్యకార కుటుంబాల జీవనోపాధి బలపడేందుకు ప్రభుత్వం చేపడుతున్న చేప పిల్లల పంపిణీ వంటి చర్యలు ఎంతో ఉపయుక్తం. చొప్పదండి నియోజకవర్గంలో మత్స్యకారుల ఆర్థిక స్థిరత్వం కోసం మరింత సహాయం అందించడానికి కట్టుబడి ఉన్నాం" అన్నారు.

### - కళ్యాణలక్ష్మీ - షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తదుపరి బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్, సిఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 57 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, 23 గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, "సామాజిక న్యాయం, ఆర్థిక భద్రత ఇవి మా ప్రభుత్వ లక్ష్యాలు. ప్రతి కుటుంబం



సంతోషంగా ఉండేలా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం" అని అన్నారు.

### - రైతు భీమా

రైతు భీమా పథకం కింద మరణించిన ముగ్గురు రైతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నామినీలకు ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే స్వహస్తాలతో అందజేశారు. రత్నంపేటకు చెందిన గడ్డి



లచవ్వ, అనంతపల్లికి చెందిన తొడేటి మల్లయ్య, కొదురుపాకకు చెందిన సిద్ధాంతి నాగరాజు కుటుంబాలకు ఈ సాయం అందింది. రైతు కుటుంబాలకు అండగా నిలబడటం తమ ధర్మమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### - సెస్ పక్షాన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా

అలాగే గత మే నెలలో నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటనపై సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్‌తో కలిసి కుటుంబ సభ్యులకు సెస్ సంస్థ పక్షాన రూ. 5 లక్షల విలువగల ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేశారు. "పౌరుల ప్రాణాలు విలువైనవి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలకు అండగా నిలుస్తూ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శనలు ప్రజల్లో విశ్వాసాన్ని మరింతగా పెంచుతున్నాయి. ఈ కార్యక్రమాలలో మండల,జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయి నాయకులు,లబ్ధిదారులు, అధికారులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కొండరెడ్డిపల్లి లో విపిఆర్ నేత్ర కంటి వైద్య శిబిరం ఏర్పాటు




నెల్లూరు (ప్రశ్న న్యూస్) వరికుంటపాడు మండలం కొండారెడ్డిపల్లి మరియు కొత్తపల్లి పంచాయతీ లో విపిఆర్ నేత్ర కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది టిడిపి పార్టీ యువ నాయకుడు బూత్ కన్వీనర్ కుమ్మిత ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కంటి వైద్య చికిత్స కోసం వచ్చిన 235 మందికి ట్రీట్మెంట్ చేయడం జరిగినది. మంత్రి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పల్లెల పేద ప్రజల కోసం, ఏర్పాటుచేసిన రిపేర్ నేత్ర వైద్య శిబిరం, ఎంతో పేద ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఎక్స్ సర్పంచ్ కుమ్మిత రమణా రెడ్డి .నర్సారెడ్డి ఇతర యువ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) భారతరత్న, భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన,తిరుపతి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని, సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ గరీబ్ హఠావో రోటీ, మకాన్, కపడ. అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు, అదేవిధంగా అంటరానితనం రూపుమాపి హరిజన గిరిజన,బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ గృహాలు పేరిట పక్కా గృహాలు నిర్మించి ఇచ్చిన ఏకైక గొప్ప మహనీయురాలని ఆయన కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భారతదేశ తొలి మహిళా ప్రధానిగా, భారతరత్న పొందిన తొలి మహిళగా భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినటువంటి ముఖ్యనేత, దేశంలో పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాల పథకం అమలు చేసిన ఏకైక వ్యక్తి, బ్యాంకులను జాతీయ చేసి దేశ ఆర్థిక పరిస్థితిని పెట్టిన గొప్ప నాయకురాలు, దేశంలోని ఆనాడు ఉన్నటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం కనుగొన్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్ ,చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివశంకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కృష్ణమూర్తి, నరేంద్రబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మూసీనా బేగం,శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో అవినీతి దందా

## - అక్రమ నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు

అక్రమ నిర్మాణమైన సరే లంచాలు ఇస్తే విద్యుత్ మీటర్లు ఇస్తాం

విద్యుత్ శాఖ అధికారులకు ఆదాయమే ముఖ్యమా, నిబంధనలు గాలికేనా

అనుమతులు లేకున్నా విద్యుత్ మీటర్లు ఇవ్వవచ్చా

ప్రభుత్వ శాఖలకు ఆదాయం భారీగా గండి కొడుతున్న అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలు

అక్రమ మీటర్లు, ట్రాన్స్ ఫారం లు ఇచ్చి కోట్లు గడిస్తున్న లైన్ మెన్, ఏఈ, ఎడిఈ, డిఈ లు

విద్యుత్ శాఖలో విజిలెన్స్ విభాగం పేరుకేనా.? అవినీతిమాయమా.?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేట్ హైదరాబాద్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిందని గల్లీ చిన్నదైనా అక్రమ నిర్మాణం మాత్రం పెద్దదిగా ఉంటుంది. అనుమతులు జి ప్లస్ టు తీసుకొని అధికారులకు లంచాలు ఇచ్చి ఎంత పెద్ద నిర్మాణమైన చేసుకోవచ్చన్న దిమ గ్రేటర్ హైదరాబాద్ లో బిల్డర్లకు, నిర్మాణదారులకు ఒక దిమ ఏర్పడింది. ఎందుకంటే అధికారులు లంచాలు తీసుకొని ఎలాంటి నీచానికైనా ఒరగడుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు అంటే వాళ్లకు అసలు లెక్కలేదు. ఫిర్యాదులు చేస్తే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోరు, దానితో అక్రమాలు అవినీతి చేయడంలో ప్రభుత్వ అధికారులు నంబర్ వన్ స్థానంలో నిలుస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకుల, ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉండడంతో గ్రేటర్ హైదరాబాదులో ఆ పార్టీ, ఈ పార్టీ అని లేకుండా ఏ పార్టీ నాయకులైన అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ అక్రమ సంపాదన తమ జేబుల్లో వేసుకొని రాజకీయాలు చేస్తున్నారని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణాల కు వత్తాసు పలుకుతున్నారు. అక్రమ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తే జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణం చేపడుతున్న ఇంటి యజమానికి నోటీసులు ఇవ్వగానే కొంతమంది చిల్లర రాజకీయ నాయకులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోన్లు చేసి ఆ ఇంటి నిర్మాణం మా కులపోడిది, మా బామ్మర్ది ది, మా బావది, మా అన్నది, మా పార్టీ వానిది అని లేనిపోని వరుసలు కలిపి అక్రమ నిర్మాణానికి రాజకీయ నాయకులు సిగ్గులేకుండా వత్తాసు పలుకుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుంటే వారిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ల తోపాటు చోటా బడా నాయకులు అందరూ టౌన్ ప్లానింగ్ అధికారులపై గుర్రుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవాలా లేదా అని టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రశ్నిస్తే మీ పని మీరు చేయండి మా పని మేము చేసుకుంటాం అని సమాధానం చెబుతున్నారని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న తదనంతరం అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ నిబంధనలో లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు తిరిగి చేపడుతున్నారని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెడదామంటే పోలీస్ శాఖ అధికారులకు రాజకీయ నాయకులు ఫోన్ చేసి ఆ బిల్డింగ్ మా వారిదే వాటిపై ఎలాంటి కేసులు పెట్టొద్దని వారికి కూడా ఫోన్ చేసి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు కొంతమంది చిల్లర రాజకీయ నాయకులు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న బిల్డింగుల ను సీజ్ చేసినా కూడా సీజింగ్ బోర్డులను యదేచ్ఛగా తొలగించి పనులు చేపడుతున్నారని పోలీస్ శాఖ అధికారులకు వాటిపై ఫిర్యాదు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని దానితో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని పోలీసు అధికారులకు తెలిపిన సిబ్బందిని ఇవ్వడంలేదని, అక్రమ నిర్మాణ దారులకు రాజకీయ నాయకుల అండదండ తో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు.

### అక్రమ నిర్మాణాలకు జోరుగా విద్యుత్ మీటర్లు, ట్రాన్స్ ఫారం లు

అక్రమ నిర్మాణాలకు విద్యుత్ శాఖ అధికారులు కరెంటు మీటర్లను నిబంధనలకు విరుద్ధంగా, అదనంగా ఎందుకు ఇస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లైన్ మెన్, ఏఈ, ఏడిఈ, డిఈ లు మాకు అక్రమ ఆదాయమే ముఖ్యమని అది అక్రమమా సక్రమమా అని మేము చూడమని ఎవరికి ఎన్ని మీటర్లు కావాలన్నా పానెల్ బోర్డు కావాలన్నా లంచాలు ఇస్తే మేము ఇస్తామని అని పోటీపడి అవినీతి అక్రమాలు జోరుగా చేస్తుంటే విజిలెన్స్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అదే వినియోగదారుడు అక్రమ కనెక్షన్ తీసుకున్నాడని కరెంటు బిల్ కట్టలేదని ఎన్నో రూల్స్ చెప్పే అధికారులు మరి అక్రమ మీటర్లను అక్రమ ట్రాన్స్ఫర్లను ఎలా ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లంచాలు ఇస్తే రూల్స్ ఉండవా వాటిని పాటించవలసిన అవసరం లేదా అలాంటప్పుడు ప్రభుత్వ నియమ నిబంధనలు ఎందుకని విద్యుత్ శాఖ అధికారులకు ప్రభుత్వ నియమ నిబంధనలు పట్టవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### పేరుకే విజిలెన్స్ చర్యలలో శూన్యం

గ్రేటర్ హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి బిల్డర్లు రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఆరు ఏడు అంతస్తుల వరకు అక్రమ నిర్మాణాలు చేస్తుంటే విద్యుత్ శాఖ అధికారులు వాటికి మీటర్లను ట్రాన్స్ఫారాలను ఏ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తున్నారని ఒకవేళ ఏర్పాటు చేస్తే ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వాటిని తొలగించాలని లేనిపక్షంలో ప్రభుత్వ నియామ నిబంధనలు ఉల్లంఘించినందుకు లంచాలు తీసుకొని ప్రభుత్వ రూల్స్ బ్రేక్ చేసినందుకు అధికారులపై శాఖపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు పెట్టాలని సామాజిక కార్యకర్తలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా అనేక అవినీతి అక్రమాలు జరుగుతుంటే స్టేట్ విజిలెన్స్ డిపార్ట్మెంటల్ విజిలెన్స్ ఏం చేస్తున్నారని అధికారులు కేవలం జీతాలు తీసుకొని ఇలాంటి అవినీతి అధికారులను ఎంకరేజ్ చేసి వాళ్ళ దగ్గర నుండి కూడా మామూలు తీసుకుంటున్నారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖలో ఇష్టారాజ్యంగా మీటర్లు ఇవ్వడం వల్ల అక్రమాలు సక్రమమవుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు మీటర్లను జలమండలి శాఖ అధికారులు తాగునీరు, డ్రైనేజ్ కనెక్షన్లను ఎలాంటి పరిస్థితుల్లో ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే సాధారణ పౌరుడు ఫిర్యాదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా ఇచ్చిన మీటర్లను ట్రాన్స్ఫారాలను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేదా విద్యుత్ శాఖలో ప్రభుత్వ నియమ నిబంధనలు తొలగించి సిబ్బంది అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం కల్పించాలని ఎందుకంటే ప్రభుత్వ రూల్స్ ఉన్న పాటించని అధికారులకు ప్రభుత్వ నియమ నిబంధనలు ఎందుకని ప్రజలు రాష్ట్ర మంత్రులను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు మరి దీనిపై రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి

### - సౌదీ బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సౌదీ అరేబియాలో జరిగిన దురదృష్టకర ఘటనలో మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈరోజు పరామర్శించారు. హైదరాబాద్ జిర్రా నటరాజ్ నగర్‌లోని బాధితుల ఇళ్లకు వెళ్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, సౌదీ ఘటన అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబ సభ్యులు సౌదీ అరేబియాకు వెళ్లాల్సిన అవసరం ఉన్నందున, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని వీలైనంత త్వరగా బాధితుల కుటుంబాలకు అందజేయాలని కవిత విజ్ఞప్తి చేశారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆమె అన్నారు.

## ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి

### - బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ప్రేమ, సేవ, శాంతి, పరిష్కారానికి బాబా నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. పుట్టపర్తిలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా సేవలను స్మరించుకుంటూ ప్రధాని రూ.100 విలువైన స్మారక నాణేన్ని, ప్రధాని మోదీతో కలిసి సీఎం చంద్రబాబు స్మారక తపాలా బిళ్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఆయన శత జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" అనేది సత్యసాయి చూపిన మార్గమని, విశ్వశాంతి, సకల జనుల సంతోషం అనే ఉన్నత భావనతో ఆయన జీవించారని గుర్తుచేశారు. "మానవ సేవే మాధవ సేవ" అని కేవలం బోధించడమే కాకుండా, దాన్ని ఆచరించి ఫలితాలు చూపించిన మహనీయుడు బాబా అని పేర్కొన్నారు. ప్రేమ ఒక్కటే మతమని, హృదయం ఒక్కటే భాష అని, మానవత్వమే కులమని చాటిచెప్పారని, ఆయన బోధనలతో నాస్తికులను సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలను తన మనో దర్శనంతో ప్రభావితం చేశారని అన్నారు. బాబాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, భక్తులను ఆయన ఎంతో ప్రేమగా 'బంగారూ' అని పిలిచే పిలుపు ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ కార్యక్రమాలపై బాబా పలుమార్లు తనతో చర్చించారని నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించిన ఘనత సత్యసాయిదని అన్నారు. నేడు 102 సత్యసాయి విద్యాలయాల ద్వారా సుమారు 60,000 మంది విద్యార్థులు ఉత్తమ విద్యను పొందుతున్నారని వివరించారు.అదేవిధంగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రులు, మొబైల్ క్లినిక్‌ల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టైనా ప్రాజెక్టును పూర్తి చేయాలని బాబా సంకల్పించారని చంద్రబాబు ఓ ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేశారు. ఈ విషయం తెలిసిన భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోట్లాది రూపాయల విరాళాలు ఇచ్చారని, దీంతో రూ.550 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని 1600 గ్రామాలకు, 30 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిందని వివరించారు. చెన్నై తాగునీటి పథకం ఆధునికీకరణకు రూ.250 కోట్లు వెచ్చించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని, ఆయన స్ఫూర్తిని, చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి దందా!

లంచాలు రోజుకు 3 నుంచి 5 లక్షలు వరకు

ఏసీబీ దాడుల్లో విస్తుపోయే నిజాలు

అన్ని సక్రమంగా ఉన్న లంచం ఇవ్వాల్సిందే

మినిమం 5వేల నుండి లక్షలలో లంచాలు

అక్రమ అపార్ట్మెంట్లకు, అక్రమ రిజిస్ట్రేషన్ లు

ఎస్ఆర్వో ల అక్రమ ఆస్తులపై ఏసీబీ దాడులు చేయాలి

"తెలంగాణ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లోనే పనులు, ఒక్కరోజు ఏసీబీ తనిఖీలతోనే రిజిస్ట్రార్ ఆఫీసుల సిబ్బంది, అధికారులు బెంబేలు, మా అవినీతి అక్రమాలపై ఏసీబీ దాడులు కొనసాగితే మూకుమ్మడిగా సెలవులో వెళ్తామని ప్రభుత్వానికే హెచ్చరికలు"

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ లో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమార్కులు ఏకంగా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను సృష్టించి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని ఏసీబీ దాడుల్లో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో కేవలం కొన్ని గంటల పాటు జరిగిన తనిఖీల్లోనే అధికారుల అక్రమ సంపాదన చూసి ఏసీబీ అధికారులు సైతం విస్తుపోయినట్టు తెలుస్తున్నది. కొన్ని కీలక ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని సిబ్బంది, స్థానిక రాజకీయ నాయకులు, దళారులు, డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రోజుకు కనీసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అక్రమ సొమ్ము ఆర్జిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. భూముల రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువ నిర్ధారణ వంటి అత్యవసర పనులకు కూడా సాధారణ ఫీజు కంటే అదనంగా పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తోందని తేల్చారు. ఈ దందా అంతా కూడా కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తులు, డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లోనే అత్యంత పకడ్బందీగా సాగుతోందని, ఆఫీసు బయట కూర్చునే కొందరు ప్రైవేట్ వ్యక్తులే లోపల జరిగే ప్రతి లావాదేవీకి, రేటును శాసిస్తున్న పరిస్థితి నెలకొందని చెప్తున్నారు.

లంచం డబ్బులు ఎక్కడా రికార్డుల్లో కనిపించకుండా, కేవలం కోడ్ భాషలో వ్యవహారాలు నడుపుతూ, లంచం మొత్తం సేకరించిన తర్వాతే పత్రాలు ముందుకు కదిలేలా వారు తమదైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని తనిఖీల్లో తేలింది. దీంతో ఆఫీస్ సిబ్బంది, రిజిస్ట్రేషన్ తో సంబంధం ఉన్న వ్యక్తులు కాకుండా ఇతరులను రిజిస్ట్రార్ ఆఫీసుల్లోకి రాకుండా నియంత్రించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

### ఏరియాను బట్టి మారుతున్న లంచాల రేటు..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్న ప్రాంతాన్ని బట్టి ఈ లంచాల రేటు కూడా మారుతోందని తెలుస్తోంది. నగరాలు, శివారు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూముల రిజిస్ట్రేషన్లలో దోపిడీ మరింత అధికంగా ఉందని చెప్తున్నారు. కొన్నిచోట్ల ఎలాంటి లిటిగేషన్ లేని సాధారణ రిజిస్ట్రేషన్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు లంచంగా తీసుకుంటున్నారని, మరికొన్నిచోట్ల ఈ మొత్తం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు కూడా చేరిందని పేర్కొంటున్నారు. అంటే, ఒక సామాన్య మధ్యతరగతి వ్యక్తి తన జీవితంలో అతి ముఖ్యమైన ఆస్తిని రిజిస్టర్ చేసుకోవాలంటే, చట్టబద్ధమైన ఫీజుతో పాటు అదనంగా వేల రూపాయలు అక్రమార్కులకు ముట్టజెప్పాల్సిన దుస్థితి ఉందన్న ఆరోపణలు ఉన్నాయి.

ఏదైనా భూమికి చిన్నపాటి లిటిగేషన్ (వివాదం) ఉన్నా, లేదా నిబంధనల విషయంలో కొంత సడలింపు అవసరమైన పనులు చేయించుకోవాలన్నా పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని అలాంటి కేసుల్లో లంచం మొత్తం వేలల్లో కాకుండా ఏకంగా లక్షల రూపాయల్లో ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. అధిక మొత్తంలో లంచం తీసుకుని చట్టాన్ని, నిబంధనలను సైతం పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాదులో అక్రమ అపార్ట్మెంట్లు, అక్రమ అంతస్తులకు రాజకీయ అండదండలు ఉన్న కొందరు డాక్యుమెంట్ రైటర్లు, దళారులు ఈ లంచాల దందాను నడిపిస్తూ, వసూలు చేసిన మొత్తాన్ని అధికారులు, సిబ్బందికి పంచుతున్నట్లు తెలుస్తోంది.

### అంతా బయట వ్యక్తులు.. డాక్యుమెంట్ రైటర్లతోనే

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది తమ సొంత కార్యకలాపాలు నిర్వహించడం కంటే, ఈ డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ దళారుల మాటే శిరోధార్యంగా పనిచేయడం ఏసీబీ దాడుల్లో గుర్తించింది. రిజిస్ట్రేషన్ పత్రాలను తయారు చేయడం నుంచి, ఆ పత్రాలను సబ్ రిజిస్ట్రార్ వద్దకు తీసుకెళ్లి సంతకాలు చేయించడం వరకు ప్రతి దశలోనూ ఈ ప్రైవేట్ వ్యక్తులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఒక డాక్యుమెంట్ రైటర్ ఏకంగా తన రోజువారీ సంపాదన లక్షల్లో ఉందని, ఇందులో ఎస్ఆర్వోలకు, సిబ్బందికి ఇచ్చే వాటాయే అధికమని స్వయంగా ఒప్పుకున్నట్లు ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఇది కేవలం ఒక కార్యాలయం పరిస్థితి మాత్రమే కాదని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల శాఖలో ఇదే తరహా వ్యవస్థ పాతుకుపోయిందని తాజా దాడుల ద్వారా స్పష్టమైంది. అయితే, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో, సబ్ రిజిస్ట్రార్ ఇండ్లలో ఏసీబీ దాడులు, తనిఖీలు ఇలాగే కొనసాగితే విధులకు హాజరుకాకుండా మూకుమ్మడిగా సెలవుపై వెళ్తామని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది ఏకంగా ప్రభుత్వానికే హెచ్చరికలు చేస్తుండటం చూస్తుంటే ఎంత భారీ స్థాయిలో అవినీతి దందా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వమే ఈ అవినీతిని పెంచి పోషిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇంత అధ్వాన్న పరిస్థితి నెలకొన్నది.

### అన్నీ సక్రమంగా ఉన్నా ఇచ్చుకోవాల్సిందే..

చట్టబద్ధంగా, ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా లంచం ఇవ్వనిదే అడుగు ముందుకు పడని పరిస్థితి రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నెలకొందని చెప్తున్నారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు అన్నీ సరిగ్గా ఉన్నా, భూమికి ఎలాంటి లిటిగేషన్ లేకపోయినా, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముందుగానే లంచం రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వచ్చిన వారు దీని గురించి డాక్యుమెంట్ రైటర్లను అడిగితే, "అన్నీ సరిగ్గా ఉన్నాయి కదా.? అని అనుకోవడానికి లేదు. అన్ని పత్రాలు ఉన్నా, ప్రతి రిజిస్ట్రేషన్‌కు కొంత మొత్తం ఇచ్చుకోవాల్సిందే" అనే సమాధానం వస్తోందని అంటున్నారు. ఈ 'కప్పం' కట్టకపోతే ఫైలు ముందుకు కదలదని, చిన్న చిన్న అభ్యంతరాలు పెట్టి రిజిస్ట్రేషన్‌ను రోజుల తరబడి నిలిపివేసే ప్రమాదం ఉందని వారు ముందే హెచ్చరిస్తున్నారు. పద్ధతి ప్రకారం అంతా ముందే చెప్పి, లంచాన్ని వసూలు చేసి, ఆ తర్వాతే పని మొదలుపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజలు అధికారులు లంచాల దాహానికి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది మరి దీనిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588